నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 26, ఫిబ్రవరి 2026 16 పేజీలు



ఏళ్లు గడిచినా నెరవేరని హామీలు

పిల్లర్లకే పరిమితమైన వంతెనల నిర్మాణాలు

నెరవేరని ప్రజల చిరకాల స్వప్నం

దశాబ్ద కాలం గడుస్తున్న ముందుకు సాగని నిర్మాణాలు

జూలూరు రుద్రవెల్లి గ్రామాల మధ్య నిలిచిన నిర్మాణాలు

శంకుస్థాపనకే పరిమితమైన శివారెడ్డి గూడెం, రెడ్డిబావి గ్రామాల మధ్య వంతెన నిర్మాణం





యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : గ్రామీణ ప్రజల దశాబ్దాల కలగా నిలిచిన వారధిలు (వంతెనల) నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు సంబంధిత శాఖ మంత్రి వంతెనల నిర్మాణాలకు హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోంది. భారీ ఆశలతో ప్రారంభించిన వంతెనల నిర్మాణాలు ఇప్పటికీ పిల్లర్ల దశలోనే నిలిచిపోవడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.

2లో

## మంత్రిగారు మాట ఇచ్చారు... కానీ...

# తీరని వారధి కష్టాలు




## రాజీవ్ యువ వికాసంకు బ్రేక్..

# యువతకు షాక్!

ఎనిమిది నెలలు గడుస్తున్న అందరి మంజూరు పత్రాలు

రాజీవ్ యువ వికాసం కోసం లబ్ధిదారులకు తప్పని నిరీక్షణ

రాష్ట్ర అవతరణ రోజునే కేటాయించాల్సిన యూనిట్లు

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న లబ్ధిదారులు..

సమాధానం చెప్పని అధికారులు

2లో




యాదాద్రి భువనగిరి, ప్రభాతవార్త: యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో అమలు లేక నిలిచిపోయింది. ఎనిమిది నెలల క్రితమే లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు యూనిట్ల కేటాయింపు జరగకపోవడంతో యువత తీవ్ర ఆందోళనకు గురవుతోంది. భారీ ప్రచారంతో ప్రారంభించిన పథకం అమలులో మాత్రం తీవ్ర జాప్యం చోటుచేసుకోవడం విమర్శలకు దారితీ స్తోంది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యూనిట్లు అందజేస్తా మని ప్రకటించిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయకపోవడంతో లబ్ధిదారులు నిరాశలో మునిగిపోయారు.



## డ్రగ్స్ నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి : కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. : యువత మత్తు పదార్థాలను వినియోగించి జీవితం పాడు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, తల్లిదండ్రులు, టీచర్ల సమావేశంలో అవగాహన కల్పించాలని, పాఠశాలలు, హాస్టళ్ల బయట షాపులలో మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, ఈ విషయంలో సరైన విధంగా కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తు పదార్థాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ" సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

2లో

మంత్రిగారు మాట ఇచ్చారు... కానీ...

# తీరని వారధి కష్టాలు

ఏళ్లు గడిచినా నెరవేరని హామీలు
పిల్లర్లకే పరిమితమైన వంతెనల నిర్మాణాలు
నెరవేరని ప్రజల చిరకాల స్వప్నం
దశాబ్ద కాలం గడుస్తున్న ముందుకు సాగని నిర్మాణాలు
జూలూరు రుద్రవెల్లి గ్రామాల మధ్య నిలిచిన నిర్మాణాలు
శంకుస్థాపనకే పరిమితమైన శివారెడ్డి గూడెం, రెడ్డిబావి గ్రామాల మధ్య వంతెన నిర్మాణం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** గ్రామీణ ప్రజల దశాబ్దాల కలగా నిలిచిన వారధిలు (వంతెనల) నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు సంబంధిత శాఖ మంత్రి వంతెనల నిర్మాణాలకు హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోంది. భారీ ఆశలతో ప్రారంభించిన వంతెనల నిర్మాణాలు ఇప్పటికీ పిల్లర్ల దశలోనే నిలిచిపోవడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.

### పిల్లర్ల వద్దే ఆగిపోయిన అభివృద్ధి...

భారీ ఆశల మధ్య ప్రారంభమైన జూలూరు-రుద్రవెల్లి వంతెన పనులు ప్రారంభ దశలో పిల్లర్లు నిర్మించిన తరువాత నిలిచిపోయాయి. దశాబ్ద కాలంగా అదే పరిస్థితి కొనసాగుతుండగా, నిర్మాణ స్థలం ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యానికి చిహ్నంగా మారింది. ఈ వంతెన పూర్తైతే రెండు గ్రామాల మధ్య దూరం గణనీయంగా తగ్గి రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలిగేది. కానీ ప్రస్తుతం ప్రజలు 10,15 కిలోమీటర్ల అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

### శిలాఫలకే పరిమితం...

శివారెడ్డిగూడెం-రెడ్డిబావి గ్రామాల మధ్య నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమైంది 2021లో సుమారుగా 6.22 కోట్లతో ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అప్పటినుండి ఈ వంతల నిర్మాణ పనులు ఎటువంటి పురోగతి కనిపించడం లేదు . వర్షాకాలంలో వాగు ఉప్పొంగితే గ్రామాలు పూర్తిగా వేరుపడే పరిస్థితి ఏర్పడుతోంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### హామీలు మాత్రమే.. పనులు శూన్యం...

రెండు జిల్లాలకు (ఉమ్మడి నల్గొండ, వరంగల్) అత్యంత కీలకమైన మోత్కూరు గుండాల మధ్య గల మోత్కూర్ బిక్కేరు వాగుపై ఇరుకైన వంతెన స్థానంలో ప్రజల సౌకర్యార్థం మెరుగైన హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు సంబంధిత శాఖ మంత్రి ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదు. దీంతో గ్రామాలకు వచ్చే ప్రజాప్రతినిధులను మోత్కూరు బిక్కేరువాగుపై వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని పలుమార్లు విన్నపాలు చేసిన నేటికీ కార్యరూపం దాల్చడం లేదు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పోచంపల్లి, వలిగొండ, బీబీనగర్ మండలాల పరిధిలో అత్యంత కీలకమైన వంతెనల నిర్మాణాలకు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చినా, ఆ తర్వాత పనులు నిలిచిపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. నిధుల కొరత, పరిపాలనా అనుమతుల ఆలస్యం వంటి కారణాలు చెబుతున్నప్పటికీ, అధికారికంగా స్పష్టత



ఇవ్వకపోవడం గమనార్హం. ఇప్పటికే నిర్మించిన పిల్లర్లు కాలక్రమేణా దెబ్బతింటున్నాయి. వెంటనే పనులు ప్రారంభించకపోతే ఇప్పటివరకు చేసిన ఖర్చు కూడా వృథా అయ్యే ప్రమాదం ఉంది. జూలూరు రుద్రవెల్లి గ్రామాల మధ్య నిర్మించి తలపెట్టిన వంతెన నిర్మాణ పనులు ఏండ్లు గడిచిపోతున్న పిల్లర్లకే పరిమితం అయ్యాయి. ప్రతి ఎన్నికలకు ముందు గ్రామాలకు వచ్చే ప్రజాప్రతినిధులు వీటిని సకాలంలో పూర్తి చేయిస్తామని ఇస్తున్న హామీలు నీటి మూటలకే పరిమితం అవుతున్నాయని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీబీనగర్ మండలం జంపల్లి, పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామాల మధ్య నిర్మించ తలపెట్టిన వద్ద నిర్మాణా పనులు సైతం అసంపూర్తిగానే ఆగిపోయాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల మండల కేంద్రం నుంచి నూనె గూడెం వెళ్లే గ్రామాల మధ్య అత్యంత కీలకమైన వంతెన నిర్మాణానికి సాక్షాత్తు సంబంధిత శాఖ మంత్రి స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలోనే నిధులు మంజూరు చేస్తున్నట్లు అందుకు అవసరమైన జీవోలను జారీ చేయాలంటూ సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు .రెండేళ్లుగడిచిపోతున్న నేటికీ బ్రిడ్జి నిర్మాణం పనులకు రూపుదిద్దుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నిధులు విడుదల చేసి, నిర్దిష్ట గడువుతో పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే మండల పరిధిలోని మరిపడిగ సీతారాంపురం గ్రామాల మధ్య కాజ్ వే లేకపోవడంతో ఏ కొద్దిపాటి వరద నీరు వచ్చిన సమీప గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోతాయి.దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న ఈ వంతెనలు పూర్తైతే ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తాయి. కానీ ఇప్పటివరకు కేవలం హామీలకే పరిమితమవ్వడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది.

### నిధుల లేమితో పనులు నిలిపివేసిన గుత్తే దారులు...

చేసిన పనులకు బిల్లు రావడం లేదని పనులు చేపట్టిన గుత్తే దారులు సకాలంలో పనులు పూర్తి చేయడానికి చొరవ చూపడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటేవంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ, కొద్ది పిల్లర్లు మాత్రమే నిర్మించి పనులు నిలిపివేశారు. అప్పట్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పనులు వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా, ప్రస్తుతం ఆ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. పిల్లర్లు మాత్రమే కనిపిస్తున్నా, వంతెన నిర్మాణం ముందుకు సాగకపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ప్రజల ప్రయాణానికి నిత్య సమస్యలు ఈ వంతెన నిర్మాణం పూర్తికాకపోవడంతో గ్రామస్తులు సమీప పట్టణాలకు వెళ్లేందుకు అనేక కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, అత్యవసర వైద్య సేవలు పొందాల్సిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి, గ్రామాలు పూర్తిగా ఇతర ప్రాంతాల నుండి వేరుపడే పరిస్థితి ఏర్పడుతోంది.

రాజీవ్ యువ వికాసంకు బ్రేక్..

# యువతకు షాక్!

ఎనిమిది నెలలు గడుస్తున్న అందరి మంజూరు పత్రాలు
రాజీవ్ యువ వికాసం కోసం లబ్ధిదారులకు తప్పని నిరీక్షణ
రాష్ట్ర అవతరణ రోజునే కేటాయించాల్సిన యూనిట్లు
కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న లబ్ధిదారులు..
సమాధానం చెప్పని అధికారులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో అమలు లేక నిలిచిపోయింది. ఎనిమిది నెలల క్రితమే లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు యూనిట్ల కేటాయింపు జరగకపోవడంతో యువత తీవ్ర ఆందోళనకు గురవుతోంది. భారీ ప్రచారంతో ప్రారంభించిన పథకం అమలులో మాత్రం తీవ్ర జాప్యం చోటుచేసుకోవడం విమర్శలకు దారితీస్తోంది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యూనిట్లు అందజేస్తామని ప్రకటించిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయకపోవడంతో లబ్ధిదారులు నిరాశలో మునిగిపోయారు. చేతిలో మంజూరు పత్రాలు ఉన్నా, యూనిట్లు ఎప్పుడు వస్తాయో తెలియక యువత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పథకం కింద కిరాణా దుకాణాలు, ఆటోలు, చిన్న వ్యాపార యూనిట్లు మంజూరు చేసినప్పటికీ, బ్యాంకుల నుంచి రుణాలు, సబ్సిడీలు విడుదల కాకపోవడంతో ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. శాఖల మధ్య సమన్వయ లోపం, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆలస్యం జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్వయం ఉపాధి ప్రారంభించాలని ఆశతో కొందరు యువత ఇప్పటికే అప్పులు చేయగా, మరికొందరు వ్యాపార ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు. కానీ యూనిట్లు అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "హామీలు ఇచ్చి మమ్మల్ని మోసం చేశారా?" అంటూ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే యూనిట్లు కేటాయించాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని లబ్ధిదారులు హెచ్చరిస్తున్నారు.

### కాగితాలకే పరిమితమైన వికాసం...

జిల్లాలో నిరుద్యోగ యువతకు వివిధ స్వయం ఉపాధి యూనిట్లు,కిరాణా దుకాణాలు, మెకానిక్ షెడ్లు, ఆటోరిక్షాలు, చిన్న వ్యాపార యూనిట్లుమంజూరు చేస్తూ అధికారికంగా ఎంపిక చేసి పత్రాలు అందజేయాల్సి ఉంది.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యూనిట్లు అందుతాయని ఆశాభావంతో ఎదురు చూశారు. అయితే నెలలు గడుస్తున్నా యూనిట్ల కేటాయింపుపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో పథకం కేవలం కాగితాలకే పరిమితమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### కార్యాలయాల చుట్టూ యువత ప్రదక్షిణలు...

యూనిట్లు ఎప్పుడు వస్తాయో తెలుసుకోవడానికి లబ్ధిదారులు సంబంధిత శాఖల కార్యాలయాలకు పదేపదే వెళ్తున్నారు. కానీ ప్రతి సారి"ప్రక్రియలో ఉంది.,త్వరలో ఇస్తాం అనే సమాధానాలు తప్ప స్పష్టమైన గడువు ప్రకటించకపోవడంతో యువతలో ఆందోళన పెరుగుతోంది. కొందరు యువకులు ఇప్పటికే కార్యాలయాలకు పది సార్లకుపైగా తిరిగినట్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజీవ్ యువ వికాస్ పథకం కింద 10,582 యూనిట్లు మంజూరి అయ్యాయి. ఇందులో ఎస్సీలకు 3644, ఎస్టీలకు 12 50, బీసీలకు 4295, ఈ బీసీలకు 1044, మైనార్టీలకు 269, క్రిస్టియన్లకు 80 చొప్పున యూనిట్లు మంజూరైనట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా ఇందులో 50 వేల లోపు 3540 యూనిట్లు,50 వేల నుంచి లక్షలోపు 2585 యూనిట్లు, లక్ష నుంచి 2 లక్షల లోపు 2260 యూనిట్లు, రెండు లక్షల నుంచి నాలుగు లక్షల లోపు 12 90 యూనిట్లు, రెండు లక్షల నుంచి 3 లక్షల లోపు 496 యూనిట్లు, 3 లక్షల నుంచి 4 లక్షల లోపు 411 యూనిట్లు మంజూరి అయ్యాయి.

### ఆశలపై నీళ్లు..

స్వయం ఉపాధి ప్రారంభించాలని ఆశతో కొందరు యువత ఇప్పటికే దుకాణాల కోసం అడ్వాన్స్‌లు చెల్లించగా, మరికొందరు వ్యాపారానికి అవసరమైన పరికరాల కోసం ముందస్తు చెల్లింపులు చేశారు. కానీ యూనిట్లు ఆలస్యం కావడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. "పథకం వస్తుందని నమ్మి అప్పులు కూడా చేశాం.. ఇప్పుడు యూనిట్ ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు" అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డ్రగ్స్ నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి. 25 :** యువత మత్తు పదార్థాలను వినియోగించి జీవితం పాడు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, తల్లిదండ్రులు, టీచర్ల సమావేశంలో అవగాహన కల్పించాలని, పాఠశాలలు, హాస్టళ్ల బయట షాపులలో మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, ఈ విషయంలో సరైన విధంగా కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన"మత్తు పదార్థాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ" సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులు వారి పరిధిలోని అన్ని పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్ పోస్టులు ఉన్నప్పటికీ నెట్ వర్క్ ఫెసిలిటీని పెంచుకొని జిల్లాలో గంజాయి వంటివి ఉత్పత్తి , రవాణా లేకుండా చేయాలని, ఈ అంశంపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో మాదకద్రవ్యాల డి అడిక్షన్ సెంటర్ ను 15 రోజుల్లో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలి. నశా ముక్త్ భారత్ కింద అవగాహన కార్యక్రమాలు పెంచాలని,



ఎన్జీవోల సహకారంతో మత్తుమం దులు తీసుకునే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలి, మున్సిపాలిటీలలో డిజిటల్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయం ,సహకారంతో విద్యార్థులు, పాఠశాలలు, విద్యాసంస్థల పరిసరాలపై గట్టి నిఘా ఉంచి డ్రగ్స్ మహమ్మారిని జిల్లా నుండి తరిమికొట్టాలని, మానస పోర్టల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు . జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణలో భాగంగా దాడులు నిర్వహించడమే కాకుండా, మత్తుపదార్థాలు వినియోగించే వారికి కౌన్సిలింగ్ చేయడం, కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. 2024లో 400 మందికి,2025లో 450 మందికి కౌన్సిలింగ్ నిర్వహించామని, చిట్యాల లో ఉన్న డ్రగ్ డి ఎడిక్షన్ సెంటర్ సరిపోనందున జిల్లా కేంద్రంలో మరో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు వచ్చేవని,ఇటీవల అవి కూడా తగ్గిపోయాయని తెలిపారు. విద్యాశాఖ తరఫున అన్ని పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ఈ సిగరెట్స్ వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ,వీటిపై పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని, టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాల్లో ఈ సిగరెట్స్ పై చర్చించాలని తెలిపారు. కొన్ని మందుల దుకాణాలలో మత్తుమందుల ట్యాబ్లెట్స్ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి ,ఈ విషయం తమ దృష్టికి తీసుకువస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంక్షేమ శాఖల అధికారులు, ఎక్సైజ్ ,మెడికల్ అండ్ హెల్త్, జిల్లా సంక్షేమ, విద్య, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కస్టమ్ మిల్లింగ్ ధాన్యం అమ్ముకున్న రైస్ మిల్లర్లు

**ఇద్దరు నిందితుల రిమాండ్**
**పరారీలో మరో ఐదుగురు నిందితులు**
**నిందితులనుంచి రూ.1,09,000 నగదు,**
**మూడు సెల్ ఫోన్లు, కారును స్వాదీనము**




**నల్గొండ. ప్రతినిధి , ప్రభాతవార్త .ఫిబ్రవరి 25 ,** రైతుల నుండి కనీస మద్దతు ధర కింద ప్రభుత్వ సంస్థల కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ప్యాడీని మరాడించి ప్రభుత్వానికి అప్పగించాల్సిన మిల్లర్లు దర్జాగా సీఎంఆర్‌ను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. నల్లగొండ జిల్లాలలో కొందరు రైస్ మిల్లర్ ధన ఆకలికి రాష్ట్రప్రభుత్వానికి రూ.43 కోట్ల మేర నష్టం వచ్చేలా చేసిన ప్రధాన పాత్రధారి ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఈ కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించారు.2022.23 రబీ సీజన్‌లో నల్గొండ పరిసర ప్రాంతాలలోని ఆర్జాలబావి సుమాంజలి పార్ బాయిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ , చిట్యాల లలో వరలక్ష్మి పార్ బాయిల్డ్ మిల్ , మునుగోడు లో మనోహర ఆగ్రో ఫుడ్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిల్లుల యజమానులు ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. నల్గొండ కు చెందిన కందుకూరి మహేందర్ ప్రభుత్వ ఏజెంట్ గా ఉండి ఐకేపి , పి ఏ సి యస్ , డి ఏ వో , ఎన్ డి సి ఏం ఎస్ ,యఫ్ పి వో సెంటర్ల ద్వారా రైతుల నుండి కనీస మద్దతు ధర తో 13,170.061 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. అయితే రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఒప్పందం ప్రకారం మిల్లింగ్ చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించలేదు . దీంతో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్గొండ రూరల్,చిట్యాల, మునుగోడు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేసిన పోలీసులు నల్గొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి ఆద్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు గా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు . పోలీసుల విచారణలో రైతులనుంచి సేకరించిన 13,170.061 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి రూ.43 కోట్లు ప్రభుత్వ ధనాన్ని దోచేశారు . సుమాంజలి మిల్ రూ.22 కోట్లు ,వరలక్ష్మి మిల్ లో రూ.19.33 కోట్ల ,మనోహర మిల్ లో రూ.1.47 కోట్ల రూపాయల విలువైన ధాన్యం ప్రక్కదారి పట్టించినట్లు పోలీసుల దర్యాప్తు లో బయటపడింది.దీంతో ప్రదాన నింధితులైన కందుకూరి మహేందర్, కందుకూరి పద్మ లను నల్గొండ మండలంలోని దోమలపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని నిందితులనుంచి రూ.1,09,000 నగదు, మూడు సెల్ ఫోన్లు, కారు ను స్వాదీనము చేసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు .ఈ స్కామ్ లో బాగస్వాములైన మాశెట్టి రాధా కృష్ణ, మేడమ్ కృష్ణమూర్తి, ఇడుకుళ్ళ దామోదర్,కందుకూరి రవి కుమార్, బూరుగు బాలకృష్ణ పరారీలో ఉన్నట్లు చెప్పారు . పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు త్వరలోనే వారిని పట్టుకొనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవరావు,నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, నల్గొండ రూరల్ ఎస్. ఐ సైదాబాబు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తున్నట్లు తెలిపారు .

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**:మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి13వ డివిజన్ లో**
**గుమ్ముల జాన్ రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరం**
**ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పంద**




**నల్లగొండ, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ మాజీ జెడ్పిటిసి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13వ డివిజన్ మర్రిగూడలో బుధవారం కీ.శే.గుమ్ముల జాన్ రెడ్డి జ్ఞాపకార్థం ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, 13వ డివిజన్ కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి గుమ్ముల జాన్ రెడ్డి జ్ఞాపకార్థం గ్రామంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.తమది మొదటి నుంచి రాజకీయ కుటుంబమని, ప్రజలకు సేవ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. తన తండ్రి జాన్ రెడ్డి స్ఫూర్తి, గ్రామస్తుల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తన సతీమణి గుమ్ముల జానకిని కార్పోరేటర్ గా గెలిపించడం పట్ల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.శంకర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 500 మంది పాల్గొనగా అవసరం ఉన్నవారికి మందులతో పాటు, 200 మందికి కంటి అద్దాలను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా 51 మందికి శస్త్ర చికిత్స అవసరం ఉన్నట్లుగా గుర్తించి శస్త్ర చికిత్స కోసం వారందరినీ హైదరాబాదుకు తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి సహకరించిన శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందానికి, గ్రామ యువకులకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్, శంకర కంటి ఆసుపత్రి ఐ క్యాంపు ఇన్చార్జి డాక్టర్ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గురిజ వెంకన్న గౌడ్, మాలే చంద్రారెడ్డి, తుమ్మల మధుసూదన్ రెడ్డి, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, గుమ్ముల నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, మర్రి సత్తయ్య, సుంకర బోయిన మధు, కొప్పుల సైదులు, నిదానంపల్లి సాయి, బీపంగి అర్జున్, సుంకర బోయిన వినేష్, దుబ్బాక మహేందర్ దండు సైదులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## గ్రామంలో స్వచ్ఛత
## - ప్రజల ఆరోగ్యం మా లక్ష్యం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25**

గ్రామంలో స్వచ్ఛత - ప్రజల ఆరోగ్యం మా లక్ష్యం అని నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అన్నారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకుని నార్కెట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ప్రత్యేక దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ సుభాన్, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, కాలువలు, దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మందు పిచికారీ చేపట్టారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ఈ చర్యలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, నిల్వ నీరు ఉండనీయకుండా సహకరించాలని పంచాయతీ అధికారులు కోరారు.







# నేరాలు-దారుణాలు

## షాపల్లి గ్రామంలో బెల్టు షాపుల నిషేధం

**గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25** మండలంలోని షాపల్లి గ్రామం లో నేటి నుండి బెల్టు షాపులను పూర్తిగా నిషేధిస్తూ గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో అక్రమంగా నడుస్తున్న మద్యం బెల్టు షాపుల వల్ల యువత చెడు అలవాట్లకు లోనవుతున్నారనే ఆందోళనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ ఏర్పుల మంజుల స్వామి మరియు పాలకమండలి సభ్యులు తెలిపారు. గురువారం గ్రామ సభలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా బెల్టు షాపులను పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు. ఇకపై గ్రామ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు ఈ తీర్మానాన్ని స్వాగతించారు. బెల్టు షాపుల కారణంగా కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని గ్రామ సభలో పిలుపునిచ్చారు.ఈ నిర్ణయంతో గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడటంతో పాటు యువత మంచి మార్గంలో నడుస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువ ఆపదమిత్ర కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25**



ఈనెల 26 నుండి మార్చి 4వ తేదీ వరకు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నిర్వహించే యువ ఆపద మిత్ర కార్యక్రమంలో పాల్గొనడానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి 110 ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఇద్దరు ప్రోగ్రాం అధికారులు ఎంపికయ్యారు. గురువారం ప్రత్యేక వాహనంలో కార్యక్రమానికి బయలుదేరిన బృందానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ఆకుల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రశాంతి,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కొప్పుల అంజి రెడ్డి, ఎన్ఎస్ఎస్ జాతీయ సమన్వయకర్త డాక్టర్ వెంకట రమణారెడ్డి, ప్రోగ్రాం ఐక్య సి డైరెక్టర్ డాక్టర్ మిర్యాల రమేష్,అధికారులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరి జాతర" చిత్రబృందానికి ఘన సన్మానం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25** మా ఊరి జాతర" చిత్రబృందానికి ఘన సన్మానం నిర్వ హించారు. జిల్లా కేంద్రం లోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చిత్ర హీరోయిన్‌తో పాటు ఫిల్మ్ మేకప్ డిజైనర్‌ను శాలు వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత, ఫిల్మ్ మేకప్ డిజైనర్ సాయిభాను ను గ్రాఫిక్స్ ఆర్టిస్ట్ గజవెల్లి వెంకన్న ఘనంగా సన్మానించారు. అలాగే చిత్ర హీరోయిన్ ప్రణిత ను కథా రచయిత, నిర్మాత పురం సంతోష్ కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హీరోయిన్ ప్రణిత మాట్లాడుతూ,"మా ఊరి జాతర చిత్రంలో నాకు హీరోయిన్ పాత్రను ఇచ్చిన కథా రచయిత, నిర్మాత పురం సంతోష్ కుమార్ కు, దర్శకుడు రమేష్ కి,ఫిల్మ్ మేకప్ డిజైనర్ సాయిభాను లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. కార్యక్రమంలో చిత్రబృంద సభ్యులు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. చిత్ర విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు.

## పైపులైన్ల ఏర్పాటుపై సర్వే

నడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :



మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో తాగునీటి సమస్య నివారణకు గాను అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బుధవారం గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ల ఏర్పాటు, మరమ్మతులకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఏ ఈ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి క్షేత్ర పర్యటన చేశారు. సర్పంచ్ గోసుల రాజేష్ అధ్యక్షతన వి డబ్ల్యూ ఎస్సీ నిర్వహించిన సమావేశంలో తాగు నీటి సమస్య ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ఎం.ఎస్ అధ్యక్షురాలుకు అవమానం

అనంతగిరి ఫిబ్రవరి 25 ప్రభాత వార్త:

మహిళా పొదుపు సంఘాల భవన నిర్మాణ పూజ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అయినా దారెల్లి నాగలక్ష్మి నీ ప్రోటో కాల్ పాటించకుండా తనను అవమానించారని వారు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామంలో బుధవారం మహిళా పొదుపు సంఘాల కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా నూతన భవనాన్ని వారికి కేటాయించారు. ఈ నేపథ్యంలో నూతన భవన నిర్మాణ పూజా కార్యక్రమం జిల్లా అధికారి ,స్థానిక సర్పంచ్ సంబంధిత అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండల మహిళా ౖసఘ అధ్యక్షురాలుగా ఉన్నటువంటి నాగలక్ష్మి కి ఉన్న కనీస అర్హతను గుర్తించకుండా కార్యక్రమంలో పాలుపంచుకొనియ్యకుండ అవమానపరిచారని తనతో కొబ్బరికాయ కొట్ట నివ్వకుండ అవమానపరిచారన్నారు. పూజ కార్యక్రమాన్ని కూడా తనకు ముందస్తుగా సమాచారం అందించలేదని వారు ఆరోపించారు. మహిళా సంఘాలకు కేటాయించిన భవన నిర్మాణ కార్యక్రమాలలో కూడా సంబంధిత వ్యక్తి అయిన తనకు సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు. స్థానిక వివోఏలు కూడా సమాచారాన్ని అందించలేదని వారు పేర్కొన్నారు. అధ్యక్షురాలుగా ఉన్న తనను కూడా నిర్లక్ష్యం చేయడం ఏంటని అన్నారు. ఈ విషయంపై అధికారులు కూడా నోరు మెదపకపోవడం విడ్డూరమని ఆమె తెలిపారు. ఇది ఇలా ఉండగా పూజా కార్యక్రమం వివరాలు సామాజిక మధ్యల్లో సమాచారం ఇచ్చే సందర్భంలో మహిళా సంఘంలో తనకున్న అర్హతను కూడా తెలపకుండా నామకార్థంగా తన పేరుని సామాజిక మాధ్య మాల్లో పంపించారని వారు వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రోటోకాల్ పాటించే విధంగా కార్యక్రమాలు జరపాలని ఆమె తెలిపారు. ఈ విషయంపై స్థానిక గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా ఆయన స్పందిస్తూ సమాచారాన్ని అందించే బాధ్యత తనది కాదు అని స్థానిక వివో ఏలే ఆ కార్యక్రమాన్ని జరిపించే విధంగా చర్యలు ఉన్నాయని సమాచారం కూడా వారే అందించాలని అన్నారు.

## అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయక కమిటీ ఏర్పాటు

అనంతగిరి ఫిబ్రవరి 25 ప్రభాత వార్త:



మండల పరిధిలోని పాలవరం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ,సహాయక నూతన కమిటీని గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ ఆద్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల సమర్థవంతమైన నిర్వహణ, పారదర్శకత కోసం ప్రభుత్వం అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ,సహాయక కమిటీలను ఏర్పాటు చేస్తోందనీ అన్నారు. ఈ కమిటీలు పోషకాహారం, మౌలిక సదుపాయాలు, పిల్లల హాజరును పర్యవేక్షిస్తాయని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు 06 సంవత్సరాల పిల్లలకు పోషకాహారం ఆరోగ్య పరీక్షలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని తల్లులకు పోషకాహారం, పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం, నిధుల వినియోగం నాణ్యమైన సేవలను అందించేందుకు, అంగన్‌వాడీల ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో మాతా శిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ అంజయ్య, కార్యదర్శి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు గోపి, అంగన్వాడి టీచర్ సైదమ్మ, రమాదేవి, ఆశా కార్యకర్తలు, సంఘ బంధం సభ్యులు పాల్గొన్నారు.

## బాపూజీ గ్రంథాలయం చుట్టూ ఆక్రమణలు



చిలుకూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న బాపూజీ శాఖ గ్రంథాలయం చుట్టూ ఆక్రమణకు గురైంది. ఎంతోమంది నిరుద్యోగులకు ఆదర్శంగా నిలిచిన గ్రంథాలయం చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశంలో రాత్రికి రాత్రే ఆక్రమించుకొని డబ్బాలు, రేకులు తో వెలిశాయి. ఇదేమిటని ప్రశ్నించిన గ్రామ పెద్దలకు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ఎదురుగా, పక్కన ఉన్న షాపులను తొలగిస్తేనే మేము కూడా వేసిన డబ్బా కొట్లను, రేకులను తొలగిస్తామని సమాధానం చెప్పారు. దీంతో కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న చందంగా గ్రామ పెద్దల తీరు మారింది. గత్యంతరం లేక గ్రంథాలయ అధికారి సర్వయ్య జిల్లా గ్రంథాలయ అధికారికి, పోలీస్ స్టేషన్ ఆశ్రయించడం జరిగింది. మంగళవారం అ ఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ఒక్క ఉన్న సేటర్ను తొలగించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని కొందరు అనుకుంటున్నారు.

## రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం.



కోదాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం రవాణా రంగంపై చిన్నచూపు చూస్తూ, కార్పొరేట్ కంపెనీలకు వంత పాడుతోందని ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వై. ఈశ్వరరావు ధ్వజమెత్తారు. బుధవారం విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తూ పట్టణానికి చెందిన లారీ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. స్వయం ఉపాధి పొందుతున్న చిన్న, చిన్న లారీ యజమానులు, డ్రైవర్ల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చలగాటం అడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 10 ఏళ్ల దాటిన వాహనాలు తిరగకూడదనే కుట్రతో ఫిట్‌నెస్ ఛార్జీల పేరిట రూ. 33 వేల వరకు వసూలు చేయడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము హైకోర్టు ద్వారా స్టే తెచ్చుకుని వెయ్యి రూపాయలే చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఫిట్‌నెస్ ఛార్జీలను తగ్గించి, పాత పద్ధతిలోనే వెయ్యి రూపాయలకే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల, అధిక టోల్ ఛార్జీలు, ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం రవాణా రంగాన్ని కుదేలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ప్రధాన సలహాదారు ఆవుల రామారావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూణం కృష్ణ, యలమందల నరసయ్య, మాజీ అధ్యక్షులు గుండపనేని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు చంద్రమోళి, బాబా, కోటయ్య, గౌస్, లారీ యజమానులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.....

కోదాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:




పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే విద్యార్థులు తమ తమ పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ప్రభుత్వం విధించిన ఐదు నిమిషాల గడువుపై అవగాహన ఉండటంతో విద్యార్థులు గడువు సమయానికి ముందే కేంద్రాల వద్దకు చేరుకుని వేచి చూశారు. హాల్ టికెట్లను సరిచూసుకుని, నిబంధనల ప్రకారం పరీక్ష గదుల్లోకి ప్రవేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.




## ఇంటర్ పరీక్షలు ప్రారంభం



నడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాల్లో బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 250 మందికి 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల కేంద్రంలో 296 మందికి 280 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 16 మంది హాజరు కాలేదు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు శ్రీనివాస్, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ లు చింతలపాటి వాణి, విజయ నాయక్, డివోలు రవికుమార్, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు. ఎస్సై అజయ్ కుమార్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ

నడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

మండలంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం కొనసాగుతుంది. రైతుల వివరాలను రిజిస్ట్రీ చేస్తున్నారు. ఈనెల 27 తో గడువు ముగుస్తున్నందున వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది రిజిస్ట్రీ కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. నూరు శాతం రైతుల వివరాలు నమోదు చేసేలా యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకుంటున్నారు.

## ఉచిత నేత్ర దాన శిబిరం ఏర్పాటు అభినందనీయం



చిలుకూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో ఉచిత నేత్రదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్యలు అన్నారు. బుధవారం స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ వారు రోగులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సూర్యాపేటలో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు. అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఒరుగంటి కిట్టు, సభ్యులు కాలంగి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, ఆధారపు మధుసూదనరావు, నాగు బండి పురుషోత్తం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు

త్రిపురారం, ఫిబ్రవరి 25. ప్రభాతవార్త:.

ఇంటర్మీడియట్20252026 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్షలు మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో బుధవారం ప్రారంభమైనట్టు పరీక్షల చీఫ్ సూపర్నెంటెండ్ సిహెచ్ కిరణ్ తెలిపారు. ఈనెల 25 నుండి మార్చి 14 వరకు నిర్వహించే పరీక్షల ప్రారంభం రోజు ఇంతకు మొదటి సంవత్సరానికి గాను తెలుగు/ సంస్కృతం పరీక్షలకు 262/253 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు అరగంట ముందే పరీక్ష హాల్లోకి అనుమతించడంతో పాటు ఐదు నిమిషాల ఆలస్యానికి అనుమతి ఉన్నట్లు తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాల లోని ఇంటర్ విద్యార్థులతో పాటు, మండలంలోని శాంతినికేతన్ కళాశాల, మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాల చెందిన ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు, పరిసర ప్రాంతాల్లో 144 శిక్షణ అమల్లో



ఉంటుందన్నారు. ఆయన వెంట డిపార్ట్మెంట్ అధికారి మహేశ్వర్ ఉన్నారు. పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహశీ ల్దార్.. కంపాసాగర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తహశీ ల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు ఏర్పాట్ల ను పరిశీలించి సంతృప్తి చెంది నిర్వాహకులకు పలు సూచన చేశారు.

## రాష్ట్రస్థాయి కరాటే విజేతలకు అభినందనలు

త్రిపురారం,ఫిబ్రవరి 25. ప్రభాతవార్త:.

ఖమ్మంలో ఇటీవల నిర్వహించిన అండర్ 14 ఇంటర్ స్టేట్స్ స్కూల్ గేమ్స్ లో మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులుఉమ్మడి సైదిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కరాటే శిక్షణలో ఆత్మస్థైర్యంతో పాటు మానసికంగా ఆత్మ రక్షణకు దోహదపడతాయన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రసన్న, దీపిక గోల్డ్ మెడల్స్ సాధించగా అక్షర, స్వాతి, దీక్షి త బ్రౌన్స్ మెడల్స్ సర్టిఫికెట్స్ సాధించినట్లు పైన తెలిపారు. రాణీ లక్ష్మీ మ్రబాయి సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలకు మూడు నెలల పాటు కరాటే శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో వారికి మంచి గుర్తింపు అవార్డు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఎందుకు సహకరించిన కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సెస్వామి, మాలోతు దశరథ నాయక్, నరేందర్,శ్రీనివాస్, లలిత, ఝాన్సీ, సరస్వతి, లక్ష్మీ్మ తదితరులున్నారు.

## విద్యార్థులు శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది



జిల్లా కలెక్టర్ హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:

పాఠశాల పరిశుభ్రతతో పాటు, విద్యార్థులు శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం అయన అనుముల మండలం కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మరుగుదొడ్లు, తాగునీటి కొళాయిలు ,తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. తాగునీటి కుళాయిల ద్వారా నీరు రాకపోవడం గమనించి ఎప్పుడు తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. అంతేకాక నల్లాల ద్వారా ఏర్పడ్డ లీకేజీలను వెంటనే అరికట్టాలని చెప్పారు. పాఠశాల టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయించాలన్నారు. టాయిలెట్లలో చీకటి ఉందని అందువల్ల వెంటనే బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.టాయ్ లెట్లతో లతోపాటు, పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు విద్యతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను బోధించాలని, పాఠశాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగతంగా వారు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలకు వచ్చిన ఫర్నిచర్ ను తక్షణమే వినియోగంలో తీసుకురావాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలో కూడా విద్యార్థులతో మాట్లాడి టాయిలెట్స్ ఉపయోగం, టాయిలెట్లు ఉపయోగించిన తర్వాత తప్పనిసరిగా నీటిని వాడాలని,టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరిచేరవని విద్యార్థులకు సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రెడ్ కో ద్వారా పైలెట్ పద్ధతిన అనుముల గ్రామానికి మంజూరైన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. రూఫ్ టాప్ సోలార్ సిస్టం మంజూరైన గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు గురించి అడిగి ఫోటోలు తీసుకున్నారు. మీ ఇంటిపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసా అని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రఘు, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

.313మంది విద్యార్థులకు గాను 304మంది హాజరు

9మంది విద్యార్థులు గైర్హాజరు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 25



నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమై 12 గంటల వరకు కొనసాగింది.జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు



చేసిన పరీక్ష కేంద్రానికి జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 313 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 304 మంది విద్యార్థులు మాత్రమే హాజరుకాగా,9మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా ఉండకుండా పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేశారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేవిధంగా ఏర్పాట్లు చేశారు అధికారులు.

## మోడల్ స్కూల్విద్యార్థిని ప్రతిభ

గుర్రంపోడు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

:సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో నల్లగొండ జిల్లా బాలికల జట్టు ప్రధమ స్థానం సాధించగా టీంలో ఉన్న గుర్రంపోడు మోడల్ స్కూల్ విద్యార్థిని కె. అరుణజ్యోతిని ప్రిన్సిపాల్ జి. రాగిణి



అభినందించారు.బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అరుణజ్యోతిని పలువురు అభినందించారు.




## వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి

పెద్దవూర, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఉషా పంక్షన్ హాల్, తేలకంటి గూడెం నందు దండ శ్రీనివాస్ రెడ్డిఅరుణ కుమార్తె ప్రీతి రెడ్డి శివశంకర్ రెడ్డి వివాహ వేడుకలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. .వీరితో పాటు ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ 8వార్డు కౌన్సిలర్ నకిరేకంటి రమణమ్మ సైదులు, పెద్దవూర మాజీ ఎంపిపి సుందర్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ దండా మనోహర్ రెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, వార్డు మెంబర్ పోలోజు రమేష్ చారి, మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, కొత్తపల్లి ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రమేష్ హిరేకర్ జీ, మాజీ సర్పంచ్ చింతలపాలెం సైదారావు, మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫ, కునూరి సైదిరెడ్డి, కోదుమూరు వెంకటరెడ్డి, రామకృష్ణ(ఆర్.కె), అలుగుబెల్లి ఆదిరెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, దండ ఎల్లారెడ్డి,డాక్టర్ కనకాల్ రెడ్డి, కత్తి లింగారెడ్డి, నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ..

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 25



నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ బుధవారం నందికొండ మున్సిపాలిటీలో జరిగిన ఒక వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక వివరాల్లోకి వెళితే నందికొండ హిల్ కాలనీకి చెందిన శ్రీనివాస్ కుమార్తె భవాని, నిఖిల్ ల వివాహ మహోత్సవం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది.ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం నవ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సుందర్ రెడ్డి,8వ వార్డు కౌన్సిలర్ రమణ,సైదులు, మాజీ కౌన్సిలర్ రమేష్ జీ,స్థానిక నాయకులు కోదండరావు,మక్బూద్ అలీ, సైదా రావు,ఘని,శివ,శాంతా కుమారి, రాజా,అర్జున్,జీవన్,సాయి,మల్లేష్,వెంకీ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

# యూరియా ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి

**మర్రిగూడ/గట్టుప్పల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

గట్టుప్పల్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) (సిపిఎం) మండల కమిటీ సమావేశంలో యూరియా ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువు రానటువంటి రైతులు ఆన్లైన్ బుకింగ్ విధానం ఎలా నిర్వహించగలరో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. యూరియా పంపిణీకి ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు తప్పనిసరి చేయడంతో స్మార్ట్‌ఫోన్లు లేని రైతులు బుకింగ్ చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెట్‌వర్క్ సమస్యలు కూడా నమోదు ప్రక్రియను మరింత క్లిష్టంగా మారుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాత విధానం ప్రకారం పాసుబుక్ ఆధారంగా రైతులకు యథావిధిగా యూరియా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియా ఆన్లైన్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేసి రైతులకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను కేంద్రం తన ఆధీనంలోకి తీసుకునే చర్యలను ఖండించారు. కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం సరైనది కాదని పేర్కొన్నారు. అలాగే, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన "వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ బిల్లు, 2025 (జి.ఆర్.ఏ.ఎం.జి)"ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం పాలైందని, దీని వల్ల పెద్ద కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి ఎరువుల కంపెనీలకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. పేదల సంపదను పెద్దలకు మళ్లించే విధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని ఆరోపించారు. వామపక్ష మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, జిల్లా నాయకులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్, ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ, టేకుమెట్ల కృష్ణ, రావుల నరసింహ, పడసబోయిన యాదగిరి, రైతు సంఘం నాయకులు మునుకు బుచ్చిరెడ్డి, జి. విశ్వనాథచారి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుడి కుటుంబానికి రూ.42,000 ఆర్థిక సహాయం

**మర్రిగూడ , ఫిబ్రవరి 25: ప్రభాతవార్త**

ఇందుర్తి గ్రామానికి చెందిన నామ రమేష్ ఇటీవల అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబానికి ఆదుకోవాల్సిన బాధ్యత ఈ పరిస్థితుల్లో అత్యంత కీలకంగా మారింది. అదే గ్రామానికి చెందిన ఏరుకొండ అబ్బయ్య గారు తన క్లాసుమేట్, బాల్యమిత్రుడు నామ రమేష్ మరణవార్తతో తీవ్రంగా దిగ్భ్రాంతి చెందారు. స్నేహబంధం విలువను గుర్తు చేసుకుంటూ, తనతో కలిసి చదువుకున్న మిత్రులకు ఫోన్ చేసి"మన మిత్రుడి కుటుంబానికి మన వంతు సహాయం చేద్దాం" అని పిలుపునిచ్చారు. ఆ పిలుపుకు మిత్రులు వెంటనే స్పందించి మొత్తం రూ.42,000 సేకరించారు.



ఈ రోజు ఆ మొత్తాన్ని నామ రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మిత్రుల సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో సహకరించినవారు: ఎస్. జంగయ్య, యజ్ఞచారి, జీ . రాజు, ఏ . అబ్బయ్య, పి . రఘు, వినోద్, ఉషారాణి, రమ్య, రజిని, ఐ . రమేష్, వి. శ్రీశైలం, పాపచారి, యాదమ్మ, బి . సైదులు, ఎల్. ప్రభాకర్ చారి, రీ. నర్సింహా, సభిత, రీ. కృష్ణ, సిహెచ్. అరుణ, నిర్మల, ఎల్ . విజయ్ కుమార్ తదితరులు. గ్రామస్తులు ఈ చర్యను అభినందిస్తూ "స్నేహబంధం ఎంత గొప్పదో ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది" అని పేర్కొన్నారు. కష్టసమయంలో ఒకరికొకరు తోడుగా నిలవడం ద్వారా సమాజంలో మానవతా విలువలు నిలబెడుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# భవానీ రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు పొందాలి

**చింతపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు శ్రీశ్రీశ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని తీదేడు గ్రామంలోని శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల (జాతర) సందర్భంగా ఆమె గ్రామస్తుల తో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు.గుట్ట అభివృద్ధికోసం దేవాలయంవద్ద దక్షిణ మండపం(హాల్)శంకుస్థాపన చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మార్చి 1నుండి 10వరకు రామలింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించబడతాయని మండల పరిసరప్రాంత ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని



స్వామివారి కృపకు పాత్రులై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇదబోయిన వెంకటయ్య యాదవ్,ఆలయ అర్చకులు సురభి సత్యనారాయణశర్మ,మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచులు ధరణిపతి రమణారావు,ఉలుపాల శేఖర్‌రెడ్డి,సోనగంటి గోవర్ధనాచారి,పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,గ్రామ పెద్దలు మర్రు రామారావు,మోర కిరణ్,అంకం అంజూర,తిరుమణి వెంకటయ్య,జూలూరి శ్రీధర్,మర్రు శ్రీనివాసరావు,కాయితి బచ్చిరెడ్డి, మర్రు సురెందర్‌రావు,జెల్ల వెంకటేశ్వర్లు,రాశిక పాండయ్య,నేలపట్ల మురళి,వీరమల్ల వెంకటయ్య,సిమర్ల శ్రీను యాదవ్,బొడ్డు యాదగిరి,రెడ్డి పరమేష్,ఇడమోని శ్రీను యాదవ్,ఉడుత శంకరయ్య,సివర్ల శంకర్,మెరిక శంకరయ్య,చింతకుంట్ల రాకేష్,వలమోని వెంకటయ్య,మెండె మల్లయ్య,సందె శంకర్,వంజాల చెన్నయ్య,సందె బిక్షం,కొన్రెడ్డి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థతతో ఉపాధి హామీ కూలీ మృతి

**నాంపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**

నాంపల్లి మండలం రాజ్యా నాయక్ తండ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులు పనిచేస్తున్న రామావత్ లక్ష్మణ్ 73 సం.అస్వస్థతతకు గురై మృతి చెందారు.వివరాల ప్రకారం ఉపాధి హామీ జాబ్ కార్డ్ కలిగి ఉన్న రామావత్ లక్ష్మణ్ బుధవారం ఉదయం 11 గంటలకు రమావత్ రూప్‌సింగ్ భూమిలో అభివృద్ధి పనులలో భాగంగా రాళ్ల ఏరుతున్న క్రమంలో అస్వస్థకు గురై కింద పడిపోయాడు.గమనించిన తోటి కూలీలు వెంటనే సిపిఆర్ చేసి 108కు ఫోన్ చేసి సమాచారం అందించారు.పని



ప్రదేశానికి వచ్చిన అంబులెన్స్ సిబ్బంది రామావత్ లక్ష్మణ్ పరిశీలించి చనిపోయాడని ధ్రువీకరించారు.ఇట్టి విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,ఏపీఓ గారికి సమాచారం ఇవ్వగా,ఏపీవో గుంటుక వెంకటేశం,సర్పంచ్ రామావత్ బుజ్జి,టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య పని ప్రదేశానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు.వీరితోపాటు ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు ఉన్నారు.

## మునుగోడు వార్త

**కుమ్మెర ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి – పోలే మల్లేష్ డిమాండ్**

మర్రిగూడ, ఫిబ్రవరి 25: ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లేష్ కుమ్మెర గ్రామంలో జరిగిన దారుణ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న స్వామి జాతర సందర్భంగా ఒక కుటుంబంపై దాడి జరిగి, రెండు నెలల పసిపాప మృతి చెందిన ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారందరినీ వెంటనే అరెస్టు చేసి, హత్య కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినమైన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి కనీసం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కుమ్మెర గ్రామ పంచాయతీ సర్పంచ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన పోలీసు అధికారులపై విచారణ జరిపి సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలతో కలిసి భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని పోలే మల్లేష్ హెచ్చరించారు.

## సత్తయ్య మృతి బాధాకరం: జితేందర్‌రెడ్డి

**చింతపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**



ఐతమోని సత్తయ్య సత్తయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, తీదేడు మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం తీదేడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఐతమోని సత్తయ్య మృతదేహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన తమవంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని జితేందర్‌రెడ్డి తెలిపారు.ఆయనవెంట మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,గ్రామశాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్,నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నేలపట్ల మురళి,గుణమోని శ్రీనివాస్,గంటల నరేష్,ఐతమోని వెంకటయ్య,సందే బిక్షం,ఐతమోని భరత్.తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శి ధాకునాయక్‌కు పరామర్శ

**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న పానుగోతు డాకునాయక్ తన విధులు నిర్వర్తించుకుని స్వగ్రామానికి వెళుతుండగా,మార్గమధ్యలో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఆయనకు స్వల్ప గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి వార్డు సభ్యులతో కలిసి డాకునాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించి,ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊరే నరేష్,గంట మల్లేష్,బిజిలి లింగం,పర్వతం కొండల్,వస్కుల బక్కులయ్య,వస్కుల శ్రీను, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు

**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**



ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం కొండమల్లేపల్లి మండలంలో ప్రశాంతంగా జరిగాయి.స్థానిక ఎస్సీ బాలికల గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 480మంది విద్యార్థులకుగాను 466మంది పరీక్షకు హాజరైనట్లు సిఎస్ శిరీలు,డీవో ముత్యాలు తెలిపారు.పరీక్ష కేంద్రంవద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్ఐ అజ్మీర రమేష్ పోలీస్ సిబ్బందికి సలహాలు,సూచనలు చేశారు.

## బాలలు ఈ సమాజపు అత్యంత విలువైన సంపద

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25**

పాలలు సమాజం అత్యంత విలువైన సంపద అని ఆచార్య శ్రీ కృష్ణ దేవరావు నల్సార్ లా విశ్వవిద్యాలయ ఉపకులపతి వ్యాఖ్యానించారు. గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం మరియు సెంటర్ ఫర్ చైల్డ్ అండ్ యూత్ జస్టిస్ విభాగం, నల్సార్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నల్లగొండ జిల్లాలోని బాలల స్థితిగతులపై చేపట్టనున్న అధ్యయనం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్సార్ లా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య శ్రీకృష్ణదేవరావు, ఎంజీ యు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీకృష్ణదేవరావ్ మాట్లాడుతూ బాలలు ఈ సమాజపు అత్యంత విలువైన సంపదగా, వారి హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతగా పేర్కొన్నారు. నల్సార్ లా విశ్వవిద్యాలయం అట్టడుగు పొరల్లోని అందరికీ న్యాయం అందించే కార్యక్రమంలో భాగంగా బాలల సమస్యలపై దృష్టి సారించిందని అన్నారు. ఈ అధ్యయనం ద్వారా జిల్లాలోని బాల కార్మిక, బాలల అక్రమ రవాణా, పర్యావరణ మార్పు మరియు బాలలపై ప్రభావం, వివిధ చట్టాల అమలు తీరును ఎంజీయూ విద్యార్థులతో అధ్యయనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సత్వర న్యాయం ప్రతి ఒక్కరి హక్కుగా



అందరికీ అందుబాటులో ప్రక్రియలో భాగంగా ఎం జియూ తో మున్ముందు అనేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఉన్నత విద్యాలయాలు నిరంతరం పరిశోధనతో విధానపరమైన మార్పు చేర్పులకు చట్టాల అమలుకు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎం జి యు ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ సమాజ పురోగతికి సామాజ శాస్త్రాల నిరంతర అధ్యయనం అవసరమని అన్నారు. అనంతరం అధ్యయనం ప్రశ్నావళిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, నల్లగొండ సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణ, ఐసిపిఎస్ అధికారి గణేష్, లేబర్ అధికారి రాజు, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ బాధ్యులు నాగరాజు, సోషల్ వర్క్ విభాగ అధిపతి డా లక్ష్మల్ల మధు,అధ్యాపకులు డా శ్రవణ్, డా నవీన్ కుమార్, నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నుండి ముందు జాగ్రత్త కొరకు హెచ్ పి వి టీకా

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25**



స్త్రీలలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ముందు జాగ్రత్తగా హెచ్ పి వి టీకాను ప్రతి ఒక్కరు తీసుకోవడం అత్యవసరమని వైద్యులు సూచించారు. గురువారం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం, కామినేని హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్పివి క్యాన్సర్ నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ ఓబీఈ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ సునీత విద్యార్థులకు క్యాన్సర్, హెచ్పీవీ వ్యాక్సినేషన్ తీసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలించాలంటే ముందుగానే జాగ్రత్తపడి హెచ్పీవీ వ్యాక్సినేషన్ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ క్యాన్సర్ తో



మరణిస్తుంది. 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉన్న ప్రతి 3 మందిలో ఒకరు హెచ్పీవీ బారిన పడుతున్నారు. అందుకే పిల్లలకు టీకాలు వేయించి వారిని హెచ్పీవీ రక్షణ సర్కిల్లో చేర్చాలని అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ ఓబిజీ ప్రొఫెసర్ రామారావు మాట్లాడుతూ హెచ్ పి వి అంటువ్యాధులు పురుషులు, స్త్రీలలో క్యాన్సర్, జననేంద్రియ మొటిమలను కలిగిస్తాయని వాటిలో సర్వసాధారణంగా గర్భాశయ క్యాన్సర్ గా పరిమాణం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది,దాదాపు అన్ని గర్భాశయ క్యాన్సర్ కేసులు హెచ్ పి వి కి సంబంధించినవే కావున వాటి నివారణకు హెచ్పీవీ వ్యాక్సిన్ అందరూ వేసుకోవాలని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ మ్యాతరి ఆనంద్, డాక్టర్ కిరణ్మయి , రమేష్ నాయక్, రవిచంద్ర, రాంబాబు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా పెద్దయ్య యాదవ్, అశోక్ గౌడ్



**కట్టంగూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని బుధవారం స్థానిక ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా మండలములోని పామన్ గుండ్ల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కట్టెబోయిన పెద్దయ్య యాదవ్ ను, ప్రధాన కార్యదర్శిగా కట్టంగూరు పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కోశాధికారిగా పరడ పంచాయతీ కార్యదర్శి బి.వెంకన్న, సంఘం గౌరవాధ్యక్షులుగా ముత్యాలమ్మగూడెం పంచాయతీ కార్యదర్శి జి.శ్రీధర్ రెడ్డిని, ఉపాధ్యక్షులుగా బొల్లెపల్లి పంచాయతీ కార్యదర్శి సరస్వతి, అనిల్ కుమార్ లను సహాయ కార్యదర్శిగా మల్లారం పంచాయతీ కార్యదర్శి మన్యం వెంకటేశ్వర్లును, ప్రచార కార్యదర్శిగా గార్లబాయిగూడెం పంచాయతీ కార్యదర్శి ఎన్.సురేష్ కుమార్ ను, క్రీడల కార్యదర్శిగా రామచంద్రపురం పంచాయతీ కార్యదర్శి టి.సాయి కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మునుకుంట్ల పంచాయతీ కార్యదర్శి ఎం.భవానిలను ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా శ్రీకాంత్ రెడ్డి, ఎస్.శ్రీను, యామిని, ప్రసన్నరాణి, లింగస్వామి తదితరులను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎంపీడీవో, ఇతర సిబ్బంది అభినందించారు.

## మార్చి I నుండి సిపిఎం ఆందోళన కార్యక్రమాలు

**చిట్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 1 నుండి 20 వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రూపొందించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల లో నెలకొన్న సమస్యలపై సిపిఎం మండల బృందం అధ్యయనం చేసి ఆందోళన కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా,లడే రాములు, కల్లూరి కుమార స్వామి,కందగట్ల గణేష్, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.






## మీలా యశోదకు ఘన నివాళులు

**కట్టంగూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త,**



కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీలా బిక్షపతి సతీమణి మీలా యశోద బిక్షపతి ఇటీవల మృతిచెందగా బుధవారం జరిగిన దశదిన కార్యక్రమంలో పలువురు బంధువులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన మీలా వేణుమాధవ్, మీలా రఘు, మీలా చిట్టి లను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో టిపిసిసి డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహ, కట్టంగూర్, బొల్లేపల్లి సర్పంచ్లు ముక్కాముల శ్యామల శేఖర్, వల్లపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలుగౌడ్, మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, వార్డు సభ్యులు మెంబర్. ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి సైదులు, బొడ్డుపల్లి వెంకన్న, యాదయ్య, బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు అంతటి నగేష్, పోగుల నర్సింహా. యూత్ కాంగ్రెస్ నాయకులు ఊట్కూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలో 19 మంది గైర్హాజర్

**డిండి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త,**



డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సర తెలుగు పరీక్షకు మొత్తం 283 మంది విద్యార్థులకు గాను 264 మంది హాజరైనట్లు సి.ఎస్. పాండురంగయ్య తెలిపారు. 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## ఆర్.టి.ఐ సాధన కమిటీ మండల ఉపాధ్యక్షుడిగా పోగుల నరసింహ గౌడ్



**కట్టంగూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త,** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కట్టంగూర్ మండల ఉపాధ్యక్షుడిగా పోగుల నరసింహ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ఫౌండర్, జాతీయ కమిటీ చైర్మన్ చంటి ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ చంటి ముదిరాజ్, సూర స్రవంతి. మల్లం వెంకటేశంల సమర్థవంతమైన నాయకత్వంలో సంస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, సంస్థ ఆశయ సాధన కోసం పూర్తి సమయాన్ని వెచ్చిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# రూట్ టాఫ్ సోలార్ సిస్టం" పనులను మార్చి మొదటి వారంలో పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**కనగల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, కనగల్ గ్రామంలో టి ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" పనులను పరిశీలించారు. కనగల్ మండలంలో, కనగల్ గ్రామంలో 292 మంది గృహ జ్యోతి లబ్ధిదారులు ఉండగా, వీరికి రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు పైలట్ పద్ధతిన ఎంపిక చేయడం జరిగింది. అంతేకాక జిల్లాలోని అనుముల మండలం అనుముల, దేవరకొండ మండలం ముదిగొండ గ్రామాలలో సైతం పైలెట్ పద్ధతిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాలలో ఈ పథకం అమలు చేయనుండగా, నల్గొండ జిల్లాలో మూడు గ్రామాలు ఇందుకు ఎంపిక కాబడ్డాయి. ఈ మూడు గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లపై రెండు కిలోవాట్ల" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేస్తారు. ముందుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతను అధికారులు సర్వే నిర్వహించి అనంతరం "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రెండు ,మూడు రోజుల్లో పైన పేర్కొన్న మూడు గ్రామాలలో సర్వే పూర్తయిన వెంటనే" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటుండగా, కనగల్ గ్రామంలో ఇదివరకే 77 ఇళ్లపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసే పనులు మొదలయ్యాయి. "రూఫ్ టాప్



సోలార్ సిస్టం" ఏర్పాటు వల్ల గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ ద్వారా విద్యుత్తు అందుతుంది. దీంతో వారు 200 లోపు యూనిట్ల విద్యుత్తును వినియోగించుకుని తక్కిన విద్యుత్తును గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరుగుతుంది. రెండు కిలోవాట్ల "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు ద్వారా సుమారు 240 యూనిట్ల వరకు విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది దీని ద్వారా ఇటు లబ్ధిదారులకు, అటు ప్రభుత్వానికి ,రెండు వైపులా మేలు కలిగే ఈ పథకం పైలెట్ పద్ధతిన విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది .మొదటి విడతన పైలెట్ పద్ధతిని చేపట్టిన" రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్" పనులను నల్గొండ జిల్లాలో త్వరితగతిన పూర్తి చేసే విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా కనగల్, హాలియా మండలాలలో బుధవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయాలని ఆదే శించారు. కనగల్ గ్రామంలో ఇప్పటివరకు 77 ఇళ్లపై పై" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, తక్కిన ఇళ్లపై కూడా సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు అవకాశాలను పరిశీలించి నిర్దేశించిన సమయం లో సోలార్ సిస్టం యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీ లించారు. లబ్ధిదారు నల్లబోతు వెంకటమ్మతో మాట్లాడుతూ ఇంతవరకు ఎంత ఖర్చు అయిందని ? ఇంటి నిర్మాణం ఎప్పుడు మొదలుపెట్టారని? బిల్లులు వస్తున్నాయా? అని అడిగారు. మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులన్నీ త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే బిల్లులు సైతం చెల్లిస్తున్నామని, ఎలాంటి అకౌంట్ సమస్యలు లేవని, శాంక్షన్ ఆర్డర్ తీసుకున్న తర్వాతే ఫోటో క్యాప్చర్ చేసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి తో మాట్లాడుతూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కనగల్ మండలంలో ఇప్పటివరకు కేవలం 47 మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగిందని, అందువలన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, మండలంలో నూటికి నూరు శాతం రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రీ కావాల్సిన అవసరం ఉందని అన్నారు.రైతులు ఎవరైనా ఇతర ప్రాంతాలలో ఉన్నట్లయితే వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాల్సిందిగా సర్పంచ్ మురళీధర్ తో కోరారు. జిల్లా కలెక్టర్ వెంట రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్,ట్రాన్స్కో ఏఈ ఆర్ ఎన్. జె. కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, సెక్రటరీ వీరబాబు, ఉన్నారు

# 2025, 26 రబీ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**సంబంధిత అధికారులను ఆదేశించిన రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 25.** బుధవారం అయన తన చాంబర్లో 2025 26 రబీ ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు ,రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వ హించారు. జిల్లాలో 202526 రబీ సీజన్లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రబి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.రబీ సీజన్లో ధాన్యం అంచనా ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగుల సమీకరణ, తూకం పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు, మిల్లర్లతో సమన్వయం వంటి అంశాలలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు .ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా ఇబ్బంది పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి



కేంద్రీకరించాలని చెప్పారు. అవసరమైతే రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలని, రైతులకు సమీపంలోనే సౌకర్యాలు కల్పించాలి, తగినన్ని గన్నీ బ్యాగులు ముందుగానే నిల్వ చేయాలని,గన్నీ బ్యాగుల కొరత రాకుండా రాష్ట్ర స్థాయి నుంచి సరఫరా కోరడం, హమాలీల కొరత లేకుండా తగిన సంఖ్యలో కార్మికులను సిద్ధంగా ఉంచడం, ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ముందుగానే గుర్తించి ఒప్పందాలు చేసుకోవడం ముందే పూర్తి చేయాలని చెప్పారు. తేమ శాతం ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల వ ద్ద తాగునీరు, టెంట్లు, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పాడు కాకుండా చూడడం చేయాలన్నారు. పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రైస్ మిల్లర్ల తరఫున 202526 రబీ సీజన్ ధాన్యం సేకరణను ప్రభుత్వానికి సహకరిస్తామని చెప్పారు . డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రామ్ పతి నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి బిసిఓ పద్య నాయక్ లీగల్ మెట్రోలాజికల్ అధికారులు శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, పౌర సరఫరాల ఎన్ఫోర్స్మెంట్ డీటీలు , తదితరులు ఉన్నారు.

# బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.

**దేవరకొండ, పిబ్రవరి 25, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందుకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాటకు కట్టుబడి రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో 42 బీసీలకు స్థానిక సంస్థల్లో చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అ ఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చట్టబద్ధత కలిగినటువంటి రిజర్వేషన్లు ఏర్పాటు చేయడానికి 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా శాశ్వతమైనటువంటి పరిష్కారాన్ని చూపి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.లేనియెడల బీసీలకు అన్యాయం చేసినట్లు అవుతుందని చరిత్ర హీనులుగా మిగిలిపోతారని చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చొల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు,పున్న వెంకటేష్, కడారి రాములు, భీమగోని శివ గౌడ్, బొమ్మిడి వెంకటయ్య పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# ధమ్మ శాంతి యాత్రకు చింతపల్లిలో ఘన స్వాగతం



**చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాత వార్త :** బి ఎస్ ఐ. ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో ప్రారంభమై హైదరాబాద్ గుండా నాగార్జునసాగర్ వరకు బుద్ధుని అస్థికలతో బౌద్ధ భిక్షువులు చేస్తున్న ధమ్మ యాత్ర బుధవారం చింతపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. మండల కేంద్రానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, అడ్వకేట్ బావుండ్లపల్లి చెన్నయ్య ఆధ్వర్యంలో ధర్మ యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎక్స్ రోడ్డు వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కాంబోడియా, థాయిలాండ్, వియత్నాం, మలేషియా, దేశాల నుంచి బౌద్ధ భిక్షువులు చేస్తున్న ధర్మ యాత్రకు ప్రముఖ నటుడు గగన్ మహల్ తోడుగా నిలిచారు. కార్యక్రమం అనంతరం జిపి రెడ్డి కన్వెన్షన్ హాల్లో బౌద్ధ బిక్షువులకు బస నిర్వహించారు.మార్చి2వ తేదీవరకు నాగార్జునసాగర్ చేరుకొని, బుద్ధుని అస్థికలను అక్కడికి చేర్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం తో పాదయాత్ర ముగుస్తుందన్నారు.మండల కేంద్రంలో స్వాగతం పలికిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వింజమూరు కృష్ణయ్య, ఎర్ర జగన్, ఎలిమినేటి నరసింహ,మాసవి పెద్దయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామ కృష్ణ, బి ఎస్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పరందములు,నర్సింగ్ రావు, సునీల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బాల నారాయణ, గోరటి గణేష్, వీకే శ్రీను, ఆగిరి రవి, వందనపు ఆంజినేయులు, సముద్రాల నగేష్, మాస సైదులు, ఉప్పల యాదయ్య, సోమరాజు ప్రదీప్, శివర్ల రమేష్, గోవిందు రవి, బీనమోని బిక్షం, మలయ్య, కృష్ణయ్య, పల్లెటి యాదయ్య, నల్ల ప్రసాద్, మల్లికార్జున్,ముదిగొండ మొగలయ్య,బహుజనులు, అంబేద్కర్ సంఘ నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించుకుందాం.... సృష్టిని కాపాడదాం



**పెద్ద అడిశర్లపల్లి, 25 పిబ్రవరి ప్రభాతవార్త:** సమాజంలోని ఆడపిల్లలను, మహిళలను సంరక్షణ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ శిశు సంక్షేమ అధికారి ఖాదీజా బేగం, సూపర్వైజర్ బి.రజిత అన్నారు, బుధవారం నాడు మండల కేంద్రంలో ని కస్తూరిబా ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ శిశు సంక్షేమ అధికారి ఖాదీజా బేగం మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కొరకు ఉన్న చట్టాలు హక్కులపై వారికి అవగాహన కల్పించారు, మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడడంతో పాటు సమాజంలో ముందంజులో ఉండాలని అన్నారు, గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం వలన వచ్చే అనర్థాల గురించి తెలియజేయాలని ఆమె తెలిపారు, యుక్త వయసు వచ్చిన తర్వాతనే బాలికలకు పెళ్లిళ్లు చేయాలన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆమె సూచించారు,అమ్మాయిలు అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామంలోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు ,ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ శిశు సంక్షేమ అధికారి ఖాదీజా బేగం, కస్తూరిబా ఆశ్రమం పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, విజయభాస్కర్, శాంతి సూపర్వైజర్ రజిత, అంగన్వాడీ టీచర్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# దోమల దాడితో బెంబేలెత్తుతున్న మోత్కూరు పట్టణం

**మోత్కూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త;**



మోత్కూరు మున్సిపాలిటీలో దోమల బెడద రోజురోజుకూ పెరుగుతూ పట్టణవాసుల జీవనాన్ని భయాందోళనలకు గురిచేస్తోంది. సాయంత్రం అయ్యే సరికి దోమలు దండెత్తుతుండటంతో ప్రజలు ఇళ్లలోనే బందీలుగా మారుతున్నారు. బయటకు వెళ్లడం, రోజువారీ పనులు నిర్వహించడం కూడా కష్టంగా మారడంతో పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.గత కొంతకాలంగా దోమల నివారణ చర్యలు పూర్తిగా నిలిచిపోవడంతో పరిస్థితి మరింత విషమించింది. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణలో తీవ్ర నిరక్ష్యం, మురుగునీటి నిల్వలు, కాలువలలో పేరుకుపోయిన చెత్త కారణంగా దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి.మురుగుతో నిండిన చెరువు... దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిన పరిస్థితి...పట్టణం మొత్తం నుంచి వెలువడుతున్న మురుగునీరు పట్టణ శివారులోని పెద్ద చెరువులోకి చేరుతోంది. నిరంతరం మురుగునీరు చేరడంతో ఆ చెరువు పూర్తిగా కలుషితమై దోమల పెంపక కేంద్రంగా మారింది. చెరువు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు దుర్వాసన, దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే కాకుండా పట్టణం నడిబొడ్డున ప్రవహించే బృందావన్ కాలువ కూడా పూర్తిగా మురుగుతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కాలువలో నీరు నిలిచిపోవడం, చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు అధికంగా పెరుగుతున్నాయి. కాలువ సమీపంలోని కాలనీల ప్రజలు ఊపిరి తీసుకోవడానికే ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

.మున్సిపల్ అధికారులు కనీసం ఫాగింగ్ చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమల నియంత్రణలో అధికారుల నిరక్ష్యం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు భయపడుతున్నారు.పట్టణంలోని పలు కాలనీల్లో మురుగునీరు నిల్వ ఉండటం, చెత్త తొలగించకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం వంటి సమస్యలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి.

**రెండు రోజుల్లో చర్యలు:**

కమిషనర్. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్‌ను సంప్రదించగా, ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. మురుగునీటి నిల్వలు, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించామని, రెండు రోజుల్లో ఫాగింగ్, బ్లీచింగ్, పారిశుధ్య పనులు చేపడతామని హామీ ఇచ్చారు.




## బాలికల ఉన్నత పాఠశాలకు బీరువా బహుకరణ

**రామన్నపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



దివంగత రిటైర్డ్ ఉపాధ్యాయులు వైద్యం జగన్మోహన్ సక్కుబాయి దంపతుల స్మారకార్థం బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని పందిరి పద్మా రమేష్ బుధవారం పాఠశాలకు బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకరించాలని, పాఠశాల సౌకర్యార్థం పూర్వ విద్యార్థిని పందిరి పద్మా రమేష్ బీరువాను అందించడం అభినందనీయమన్నారు. వారి వెంట వైద్యం వెంకటేష్ ,వైద్యం జగన్మోహన్ మనవరాళ్లు వైద్యం గాయత్రి సూరజ్, పందిరి సాయి సింధు, వైద్యం ఇషాన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఘనంగా బ్రిలియంట్ స్కూల్ IIవ వార్షికోత్సవం





**ఆత్మకూర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్ 11వ వార్షికోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా సంస్కృత కార్యక్ర మాలు నిర్వహించారు బుధవారం నాడు పిఎస్ గార్డల్లో నిర్వహించిన బ్రిలియంట్ స్కూలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భువనగిరి అడ్వకేట్ పి పి ఎండి రహీం మాట్లాడారు పిల్లలు వేరే చోటుకు పోకుండా ఆత్మకూరు లో ఉండి విజ్ఞానంతో పాటు చదువు స్థాయికి పోవాలని ఉద్దేశంతో మాజీ జెడ్పిటిసి పూర్ణ చంద్ర రాజు స్కూల్ నిర్వహించి సేవ చేయడం హర్షనీయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి. మాజీ ఎంపీపీ పి హేమలత రాజు. మాజీ ఉపసర్పంచ్ నవ్య రుక్మిణి సర్పంచ్ ఎల్లారెడ్డి. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



మున్సిపల్ కేంద్రంలోని బుధవారం పురపాలక కార్యాలయాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రతినిత్యం బీపీ షుగర్ తో పాటు జనరల్ వ్యాధుల కోసం వచ్చే వారి కోసం ఎల్లప్పుడూ మందులను సిద్ధంగా ఉంచాలని రాత్రి సమయంలో కూడా డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది, కాగా 15వేల జనాభా గల పోచంపల్లి మున్సిపాల్ ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఏర్పాటు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సంబంధిత మంత్రిని త్వరలోనే కలిసి ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు.

## ప్రజా జీవితంలో సీసీ కెమెరాలే కీలకం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ప్రజా జీవితంలో ఎన్నో సమస్యల పరిష్కారానికి సీసీ కెమెరాలే కీలకమని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ పరిధిలోని ఏ జి ఐ గ్యాస్ ఫ్యాక్టరీ యజమానులు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా 19 లక్షల రూపాయల విలువైన సీసీ కెమెరాలు భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ కు అందజేశారు.స్టేషన్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ డైరెక్టర్ మాయాంక్,జనరల్ మేనేజర్ శివరాం లు, పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**మోత్కూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త;**




మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షా కేంద్రానికి మోత్కూరుతో పాటు సమీపంలోని గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు.పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాల ప్రకారం, మొత్తం 545 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, వారిలో 8 మంది గైర్హాజరయ్యారు. జనరల్ గ్రూపులో 417 మందికి గాను ముగ్గురు, వొకేషనల్ గ్రూపులో 128 మందికి గాను ఐదుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు.మొదటి రోజు పరీక్ష ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగిందని, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పి. విజయలక్ష్మి తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు, పకడ్బందీ ఏర్పాట్లు కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణ తీరును డీఈసీ సభ్యుడు రవీందర్, తహశీల్దార్ పి. జ్యోతి సందర్శించి పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని వారు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి 108 కళశములతో క్షీరాభిషేకం

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం నిత్య హోమం, శ్రీ సుదర్శన ఆవాహనం,108 కళశములతో క్షీరాభిషేకం అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోట పుష్పలత మల్లారెడ్డి,గట్టు పాండురంగారెడ్డి ,పడమటి మహిపాల్ రెడ్డి, కోట అజిత్ రెడ్డి ,నూకల లింగస్వామి యాదవ్ ,రంగం మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి ,కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి ,కోట మధు మోహన్ రెడ్డి, కోట రంగారెడ్డి, మంచాల నవీన్, మేకల తిరుమలేష్ యాదవ్,సిరిపంగి రాములు, పట్నం పారిజాత ,కర్నాటి భార్గవి, దారెడ్డి ఐశ్వర్య, చుక్క మంజుల, ఆవుల మాధవి తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతుండగా భోజనాలు బాగుండటం లేదని విద్యార్థులు తెలియజేయడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే మెస్ ఇంచార్జ్ మరియు వంట వారిని మార్చాలని ఫిర్యాదు చేయడం జరిగింది విద్యార్థులు సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేసారుఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సందీప్ కాంగ్రెస్ నాయకులు మరియు పాల్గొన్నారు

## గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25. ప్రభాతవార్త:.**

స్వయం సహాయక సంఘాల శిక్షణ సమావేశాల నిర్వహణ కొరకు రూ 10 లక్షల ఉపాధి హామీ నిధులతో మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో నిర్మిస్తున్న గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి బుధవారం పంచాయతీరాజ్ ఏఈ వరలక్ష్మి ,ఏపిఎం గుంటి దిలీప్ కుమార్,గ్రామ సంఘ బంధం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని సంఘాల బలోపేతం తో పాటు సంఘాలలో నాయకత్వ లక్షణాల పెంపు ఉపాధి అవకాశాల మెరుగు తదితర ప్రయోజనాల కొరకు భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దాములూరి రంగారావు, బండ్ల మట్టయ్య, మాజీ ఉప సర్పంచ్ జంగా వెంకటయ్య, బొడ్డు సోమలింగం, బండ్ల



వెంకటయ్య, దైద మురళి, గ్రామ సంఘం అధ్యక్షురాలు బెజ్జం శ్రావణి, భైరం మణెమ్మ, వివోఏలు దైద యశోద, పురం స్వాతి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులకు హాజరైన సర్పంచులు

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 25ప్రభాతవార్త**



పరిపాలన పై, చట్టాలపై అవగాహనా కలిగి వుండాలనే ఉద్దేశ్యం తో, ఇటీవల సర్పంచులు గా ఎన్నికైన వారికి,పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆద్వర్యంలో, స్థానిక చట్టాలపై అవగాహనా, ఆర్థిక వనరుల వినియోగం, వంటి సమగ్ర సమాచారం నైపుణ్యం కలిగి ఉండాలనే ఉద్దేశ్యం తో, నల్లగొండ లో నిర్వహిస్తున్న రెండవ రోజు శిక్షణా తరగతులకు హాజరైన సర్పంచులు పూర ప్రసన్నరాబర్ట్, బ్రాహ్మణుల రోజా, ఉమా రాణి, పార్వతమ్మ, పందిరి మారయ్య, సైదిరెడ్డి, సర్గాల నాగరాజు, బొబ్బిలి కావ్య శ్రీనివాస్ తదితరులున్నారు.

## అర్హులైన రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి సైదానాయక్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25. ప్రభాతవార్త:.**

అర్హులైన రైతులందరూ వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రాయోజిత పథకాలలో లబ్ది పొందేందుకు ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ రైతు వేదికలో నిర్వహించిన రైతుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రయోజనాలు విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరూ భూసారాన్ని పరిరక్షి ంచి నేల ఆరోగ్యాన్ని కాపాడడంతోపాటు



తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన పంటలను సాగు చేసేందుకు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గుచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రమేష్ నాయక్, షఫీ,గోపి, జ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రణాళికతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ప్రత్యేక ప్రణాళికతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ కొండ శ్వేతజోష్ గౌడ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం మొలకల కాలువ గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులతో ఐదు లక్షలు సీసీ రోడ్డు కు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య, డ్రైనేజీల నిర్మాణంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భోగబోయిన రాజు యాదవ్, ఉప సర్పంచ్ షేక్ జానీ పాషా, గ్రామ కార్యదర్శి లింగంపల్లి వెంకన్న, వార్డు సభ్యులు సావిత్రమ్మ, అన్నపూర్ణ, సైదులు, జానకి రాములు, కో ఆప్షన్ సభ్యులు షేక్ నాగుల్ పాషా, పొదిలి గోవిందు,నాగరాజు, భోగబోయిన గంగయ్య, లింగయ్య, కనకయ్య, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్ల నడుమ.. ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**...మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ పరీక్షలు మిర్యాలగూడ పట్టణంలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని చర్చి రోడ్డులో గల కేవీఎన్ జూనియర్ బాలుర కళాశాల, హనుమాన్ పేటలోనీ కేవీఎన్ బాలికల (సాకేత) కళాశాల, శ్రీ అరోరా జూనియర్ కళాశాల, సినాప్సి జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల,గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట, 45 నిమిషాల ముందే చేరుకోవడంతో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. ఉదయం 8:30 గంటల నుంచి కేంద్రం హాల్లోకి అధికారులు ప్రతి



విద్యార్థికి ప్రత్యేకంగా తనిఖీ చేసి పంపించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఇద్దరు పోలీస్ లు, పాటు ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిని నియమించారు. గురుకుల జూనియర్ కళాశాలను డిఐసి మెంబర్లు పద్మ, మరో ఇద్దరు రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులు తనిఖీ చేశారు. ఆయన వెంట సిట్టింగ్ స్క్వాడ్ సత్యనారాయణ, సిఎస్ కృష్ణ నాయక్, డివో హరికృష్ణ,లు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**

హాలియా పట్టణంలో సాగర్ రోడ్ లో నివాసం ఉంటున్నా జబ్బార్ గత కొన్ని రోజుల ముందు రోడ్డు ప్రమాదం లో గాయపడి ఆర్థిక ఇబ్బంది పడుతున్నా నిరుపేద కుటుంబానికి అమీర్ అలి ఫౌండేషన్ చేయూతగా నెల రోజుల కిరాణ సరుకులు బియ్యం కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్నా నాగర్జున సాగర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మజహార్ మొయినోద్దీన్ మాట్లాడుతూ తాపీ పని చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే దినసరి కూలి రోడ్డు యాక్సిడెంట్ కి గురై తీవ్ర గాయాలకి గురయి గత కొంతకాలం గా మంచానికే పరిమితం కావడం బాధ కరం. తన కుట ుం బ పోషణ భారంగా మా రడం తో మా నవ త్వం తో స్పం దించి ఏవరైనా దాతలు తనకి సహాయం చేసేందుకు విజ్ఞప్తి చేస్తూన్నా జబ్బార్ కి మనం ఉన్నామనే ధైర్యం ఇద్దాం చిరు సహాయం చేద్దాం అని కోరారు. కార్యక్రమం లో అమీర్ అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలి, అమీర్ అలి ఫౌండేషన్ సభ్యులు ఖాజ మైనుద్దిన్, గఫార్, కోటీ, తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నెరవేర్చిన 2వ వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:**

హాలియా మున్సిపాలిటీ 2వ వార్డు లో రోడ్లు పరిస్థితి అధ్వానంగ ఉండడంతో కాలని వాసులు ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయాన్ని 2వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ సైదులు దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి వారి సొంత నిధులతో మట్టి పోయించి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించిన ఆయనను వార్డు ప్రజలు అభినందించారు. రోడ్ల మరమ్మత్తు పూర్తి కావడంతో వాహన దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, బాబుద్దిన్, మదన్ రెడ్డి, నాగరాజు, కృష్ణ, శేఖర్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ వృత్తికి మంచి కంటి చూపు ఎంతో అవసరం

### జిల్లా ఎస్పీ కె. నరసింహా





**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :** నిత్యం వందలాది వాహనాలతో కుస్తీ పడుతూ ప్రజలను, నిత్యవసర వస్తువులను ఒక ప్రాంతం నుం చి ఇంకొక ప్రాంతానికి తరలించే డ్రైవర్లకు సరైన కంటిచూపు ఎంతో ముఖ్యమని జిల్లా ఎస్పీ కే నరసింహా అన్నారు. హుజూర్ నగర్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యం లో రాష్ట్ర డిజిపి నిర్వహిస్తున్న అరైవ్, అలైవ్ కార్యక్రమం లో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలో టౌన్ హాల్లో డ్రైవర్ లందరికీ నిర్వ హించిన ఉచిత కంటి వైద్య శిబిరం ను ప్రారంభించి అనంత రం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ, గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా డ్రైవ ర్లు పని చేయాలని డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పనిని ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామం గా కష్టపడుతూ డ్రైవర్లు ఆరోగ్యాలను లెక్క చేయలేకపో తున్నారని ఎస్పి ఆవేదన వ్యక్తం చేశారు, డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మంద గించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వ హించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలని , కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహ నాలు నడపగలరని అన్నారు. డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేయకుండా వైద్య సేవలు పొంది కంటి చూపు మెరుగు పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, లైన్స్ క్లబ్ డాక్టర్లు, స్థానిక కంటి ఆసుప త్రుల డాక్టర్ల సహ కారం తో ఈరోజు పెద్ద ఎత్తున కంటి పరీ క్షలు నిర్వహించాం అని తెలి పారు. రోడ్డుపై ఎడమ వైపున వాహనాన్ని నడపాలని, ఎక్క డపడితే అక్కడ వాహనా లు నిలపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు పెరుగు తాయి అన్నారు. డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపా రు. మద్యం సేవించి వాహనం నడపకూడద ని, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయం లో సెల్ ఫోన్ వినియోగించరా దని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని కాసేపు విశ్రాంతి తీసుకోవాల న్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు లైసెన్స్, ఇన్సూ రెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండడం తో పాటు నడిపే వాహనానికి బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉండేలా చూసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా 5వందల మం ది డ్రైవర్లకు ఉచిత కంటి పరీ క్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ చరమంద రాజు, స్పెష ల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు ఎస్ఐ లు మోహన్ బాబు, నరే ష్ కోటేష్, ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డా.ప్రవీణ్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జిలానీ, డాక్టర్లు నాగేందర్, స్థానిక కంటి ఆస్పత్రి డాక్టర్ ప్రవళిక, లయన్స్ క్లబ్ డాక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

**గరిడేపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలంలో బుధవారం శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ అధికారులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పట్టదశలో ఉందని పరిశీలన ప్రాంతం తెలిపారు. ఈ దశలో వరి పంటకు వివిధ తెగుళ్ల ఆశించినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. వరి పంటలకు సోకిన వివిధ రకాల తెగుళ్ల నివారణకు శాస్త్రవేత్తల బృందం రైతులకు పలు సూచనలను చేశారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అగ్గి తె, ఆకు మచ్చ తెగులు వృత్తి చెందడానికి అనుకూలంగా ఉన్నాయన్నారు. అగ్గి తెగులు పూత దశకు చేరిన పంటల్లో విందుపై ఆశించినట్లయితే మెడ విరుపు తెగులుగా మారి దిగుబడి నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. దీని దృష్టిలో పెట్టుకుని రైతులు అగ్గి తెగులు, మెడ విరుపు తెగులు, ఆకు మచ్చ తెగులు నివారణకు ట్రై సైకలాజోల్, మాన్కో జబ్ 2.5 గ్రాములు లేదా ఐసో ప్రోతయోలిన్ 1.5 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. నత్రజని ఎరువును మోతాదుకు మించి వేయకూడదన్నారు. ఊరిలో కాండం కుళ్ళు తెగులు ప్రధానంగా అధిక తేమ, నత్రజని ఎరువుల వాడకం వల్ల వస్తుందని రైతులకు వివరించారు. ఆకు తొడుగులపై నల్లటి మచ్చలు కాండం కుల్ల, పిలకలు విరిగిపడటం లాంటి లక్షణాలను కలిగి ఉంటే వీటి నివారణ కోసం ఎకరానికి 200 గ్రాముల కార్బండిజం, మంకోజబ్ చల్లడం లేదా కార్బండిజం లీటర్ నీటిలో ఒక గ్రాము కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పూత దశకు చేరిన పంటల్లో పొట్ట కుళ్ళు



తెగులు ఆశించే అవకాశం ఉంటుందన్నారు. 20 నుంచి 28 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉన్నప్పుడు దీని ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. ఈ తెగులు ఆశించినప్పుడు పొట్ట పైన నల్లని మచ్చలు ఏర్పడటం, వామ్మొ పొట్ట కుళ్ళిపోవడం, తాలు గింజలు ఏర్పడటం గమనించవచ్చని రైతులకు సూచించారు. ఈ రకమైన తెగులు నివారణకు ఒక గ్రాము కార్బండిజం లీటర్ నీటిలో కలిపి లేదా ఒక మిల్లీలీటర్ ప్రొపికోనజోల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన సంస్థ కంప సాగారానికి చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ లింగయ్య, డాక్టర్ బి శ్రీధర్, సస్యరక్షణ శాస్త్రవేత్త రాములమ్మ, గరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్, హుజూర్నగర్ వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి దేవాలయ పునః నిర్మాణ పనులు

**మఠంపల్లి. ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

మఠంపల్లి మండల కేంద్రంలో గత 23 సంవత్సరాల క్రితం అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించి అనివార్య కారణాలతో నిలిచిపోయాయి ఇటీవల కొందరు భక్తులు కమిటీగా ఏర్పడి నిలిచిపోయిన అయ్యప్ప స్వామి దేవాలయం పనులను ప్రారంభించాలని సంకల్పంతో స్థల దాతలతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకువచ్చారు. బుధవారం అయ్యప్ప స్వామి దేవాలయం పునః నిర్మాణ పనులను అర్చకులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు గణపతి పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం వాస్తు పూజ అనంతరం 11.22 నిమిషాలకు దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన గావించారు ఈ సందర్భంగా వందలాదిగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తరించారు పలువురు అయ్యప్ప స్వామి భక్తులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అయ్యప్ప స్వామి దేవాలయం లేకపోవడంతో మాలా ధారణ భక్తులు అనేక ఇబ్బందులు పడ్డారని అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని కోరారు కొంతమంది భక్తులు అక్కడే దేవాలయానికి విరాళాలు ప్రకటించారు అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగిందిఈ కార్యక్రమంలో అర్చకులు శాండిల్య, సోమయాజుల సూర్యనారాయణమూర్తి, అప్పలాచార్యులు, చంద్రమోళీశ్వర్ మారుతి వెంకటరమణ,వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.






# ఉద్యోగులకు హెల్త్ కార్డుల మంజూరు హర్షణీయం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రం లో ని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యా య పెన్షనర్లకు హెల్త్ కార్డు లు మంజూరు చేసి నగదు రహిత వైద్యం అందించటానికి చర్యలు తీసుకోవడం పట్ల సూర్యాపేట జిల్లా ఎస్ టి యు ప్రధాన కార్య దర్శి పాలూరి అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. హుజూర్ నగర్ లో బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు కోటి ఇరవై లక్షల ప్రమా ద భీమా, 10 లక్షల సాధారణ భీమా కల్పించడంతో పాటు 17 లక్షల మందికి ఆరోగ్య భద్రత కల్పిస్తూ సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉండాలని, నిధుల కొరత లేకుం డా చూడాలని, మోడల్ స్కూ ల్స్, గురుకుల, కేజీబీవీ పాఠ శాల ఉపాధ్యాయులు అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయా లని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉద్యోగులు ఈ పథకంలో చేరేందుకు ఆప్షన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెం ట్ పొందిన సిపిఎస్ ఉద్యోగు లకు 100 శాతం ప్రభుత్వ ఖర్చుతో ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### తొలిరోజు 10 మంది విద్యార్థులు గైర్హాజరు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రాంభమైనాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే వార్షిక పరీక్షలకు విద్యార్థులు సమయానికంటే ముందుగానే నేరేడుచర్ల ప్రభుత్వ, స్పంధన జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. 409 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 339 మంది విద్యార్థులు మాత్రమే హాజరైనారు. మిగిలిన 10 మంది గైర్హాజరైనట్లు ఆయా పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెంట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేవకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు త్రాగునీటితో పాటు, వైద్యం కోసం వైద్య సిబ్బందిని పరీక్షా కేంద్రాలలో నియమించారు. వీరితో పాటు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ ను అమలు చేశారు.

# కౌన్సిలర్ గా గెలిచిన మిత్రునికి మిత్ర బృందం సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇటీవల 19 వ వార్డు లో స్వతం త్ర అభ్యర్థి గా పోటీ చేసి గెలిచిన వల్లపుదాసు కృష్ణ గౌడ్ కి 1998 బ్యాచ్ 10 వ తరగతి మిత్రులు శాలువా, పూల మాలలతో బుధ వారం ఆత్మీయ సన్మానం చేశా రు. అలాగే ఈ విజయానికి సహకరించిన స్థానిక ముస్లిం మైనార్టీ సోదరులై న సైదా మేస్త్రి, సయ్యద్ రఫి లకు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్ర మం లో చిన్ననాటి స్నేహితులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాలకి రణ్ సుమ న్, జానీ పాషా, షపి నాగసైదు లు, సైదులు, లింగ స్వామి, సంజీవ్ రెడ్డి భాస్కర్, గురవయ్య, నాగయ్య, వెంకటే శ్వర్లు పాల్గొన్నారు

# కళ్యాణమాడిన శ్రీ వేంకటేశ్వర స్వామి....

రాజాపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పెండ్లి కుమారుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు రేణిగుంట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వివాహ వేడుకలు జరుపుకున్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు, దాతలు భక్తజన సందోహం మధ్య శ్రీ స్వామివారి జయ జయ ధ్వానాల మధ్య శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. వైదిక కార్యక్రమం నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యులు ఇతర అర్చక బృందం శ్రీ స్వామివారి కళ్యాణ తంతును అద్భుతంగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం కనులకు కట్టినట్టుగా మంత్రోచ్ఛరణలు జరగడంతో పాల్గొన్న భక్తజనుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్ గుప్త , కూర బద్రీనాథ్ గుప్త, సూది రెడ్డి నాగిరెడ్డి, సమ్మెట శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. పలువురు దంపతులు కళ్యాణం లో పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళ్యాణ ముఖ్య ఘడియలు అయిన జన్మ



ఉపవీతం, పాణిగ్రహణం, జీలకర్ర ప్రధానం, మాల ధారణ, మాంగల్య ధారణ, తలంబ్రాలు, వడి బియ్యం సమర్పణ ప్రాశస్త్యాలను అర్చకులు అద్భుతంగా వివరించారు. శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తజనులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. పాల్గొన్న భక్తజనులందరూ జన్మ ధన్యులని అన్నారు. పాల్గొన్న భక్తులకు ఆశీర్వచనము తీర్థప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక కళ్యాణ మండపం ఏర్పాటు జరిగింది. మంటపంతో పాటు పరిసరాలను విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి శాంతి పాఠం చతుస్థానార్చన, మూలమంత్ర మూర్తి మంత్ర హోమాలు, శ్రీ మహాలక్ష్మి ఇష్టి,



నిత్య పూర్ణాహుతి బలిహరణ సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ సామూహిక శ్రీ మహాలక్ష్మి కుంకుమార్చన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు జరిగాయి. కోరిన కోరికలు తీరుస్తూ ఆలయ దర్శనాన్ని చేసుకున్న భక్తులకు ఆపన్న హస్తం అందజేస్తున్న శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కోటి దండాలు అంటూ భక్తులు దర్శించుకున్నారు. ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఆనందంగా ఉంచాలని ఆలయ ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను వేడుకున్నారు. శ్రీ స్వామి వారు రాజపేట ప్రాంతంలో కొలువై తీరడం తమ అదృష్టమని మండల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే అదృష్టం కల్పించినందుకు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.




## జై శ్రీమన్నారాయణ భక్త బృందం చే సామూహిక పారాయ్యణ....

.. రాజాపేట ఫిబ్రవరి 25 ప్రభాతవా



రాజాపేట మండల కేంద్రానికి చెందిన జై శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏకరూప దుస్తులు ధరించి పారాయణం గావించారు. శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఎదుర్కోలు పురస్కరించుకొని రెండు రోజులపాటు ఆలయ ముఖమండపంలో స్వామివారిని తలుస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీ విష్ణు సహస్ర పారాయణం, లలిత సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు జగదాంబ, బీర్ల భాగ్యలక్ష్మి, పెంట రజిత, బోగలత, పుష్పలత, పరమేశ్వరి, నాళ్ల పద్మ, బెజుగం స్వప్న, రాపాక భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు వీరిని ఆలయ ట్రస్టు సభ్యులు అభినందించారు అంతకుముందు శ్రీ స్వామివారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆధ్యాత్మిక సేవలు భక్తి భావం పెంపొందించేందుకు జై శ్రీమన్నారాయణ భక్త బృందం చేస్తున్న విశేష కృషి వెలకట్టలేనిదని ట్రస్టు సభ్యులు అర్చకులు కొనియాడారు.

## ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం



రాజాపేట ఫిబ్రవరి 25 ప్రభాతవా

రాజాపేట మండలం జాల గ్రామంలో బుధవారం నల్గొండ పశుగణాభివృద్ధి,రాజాపేట పశుసంవర్ధక శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పశు గర్భకోశ పరీక్ష మరియు చికిత్స శిబిరం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గంధమళ్ళ నవనీత నర్సి ములు ఉప సర్పంచ్ కొల్లూరి లావణ్య లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఈనిన తర్వాత పాడి పశువులకు తప్పకుండా మూడు నెలలకు కట్టించాలన్నారు. పోషణలో పిండి పదార్థాలు, మాంసకృతులు విటమిన్స్, స్థూల సూక్ష్మ పోషకాలు మినరల్స్ సమతుల్యంగా ఇస్తే పాడిపశువులు సరైన సమయంలో ఏదకొచ్చి మూడు నెలలు లోపు కట్టే అవకాశం ఉంటుందన్నారు. రైతు సోదరులందరూ వందరోజుల ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆవుల,గేదెల పాకలు1 లక్ష రూపాయలు, గొర్రెల మేకల పాకలు 92 వేలు మరియు కోళ్లపాకలు 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకోవాలని రైతు సోదరులకు సూచించారు. ఈ చికిత్స శిబిరంలో శారజీపేట పశువైద్యాధికారి డాక్టర్ సామ నవీన్ రెడ్డి, గోపాలమిత్ర సూపర్ వైజర్ గోపగాని భానుప్రసాద్ గోపాలమిత్రులు బర్మ రాంచందర్,మహేష్, సట్టు బాల కిషన్, శ్రీశైలం పశు వైద్య సిబ్బంది గోగులోతు అశోక్, తిప్పర్తి శ్రీకాంత్,అజయ్, తాజ మాజీ సర్పంచ్ గుంటి మధుసూదనరెడ్డి ఫార్మా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సహకారంతో బియ్యం అందజేత

రాజాపేట ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవల మరణించిన వడ్లకొండ కొండయ్య కుటుంబసభ్యులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో బుధవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ సభ్యులు దొంకెన శైలజ భాస్కర్, చల్లూరి చిన్న పోశయ్య బల్ల మహేష్ కలకుంట్ల సంపత్ చల్లూరి భాను పుల్లంగాని రాజు ఉమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నా రు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



తుర్కపల్లి ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట సహాయ వ్యవసాయ సంచాలకులు శాంతినిర్మల మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అనేది రసాయన ఎరువులు, కలుపు మందులు, పురుగు మందులు వాడకుండా కేవలం దేశీ ఆవు పేడ, మూత్రం ఆధారంగా సాగు చేసే పద్ధతి అని తెలిపారు .ఈ వ్యవసాయ పద్ధతుల్లో జీవామృతం, బీజామృతం వాడటం, అచ్చదనం ,మిశ్రమ పంటలు ఇతర సేంద్రీయ పద్ధతులను పాటించడం ద్వారా పెట్టుబడి లేని వ్యవసాయం ఆరోగ్యకరమైన దిగుబడి సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, ఏఈవోలు పృథ్వీరాజ్ ,దివ్య ,కావ్య, జెస్సి ,తిరుమలరావు, రాకేష్, కృషి, సఖిలు ,కళ్యాణి ,మంగ, అఖిల, పాల్గొన్నారు

## స్వామి అమ్మవార్లను దర్శించుకున్న దానం నాగేందర్



యాదగిరిగుట్ట ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహా స్వామి దేవస్థానంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్వామి అమ్మవార్లను దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆయనకు స్వామి అమ్మవార్ల ప్రసాదం అందజేశారు. అలాగే ఆయనకు నారసింహుడి చిత్రపటాన్ని ఈవో భవానీ శంకర్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురేంద్రాచార్యులు శ్రీధర్ ఆచార్యులు డిఇ. దౌర్బాల భాస్కర శర్మ గజ్వేల్ రఘు నటరాజు సీతారామచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట ఫిబ్రవరి 25 ప్రభాతవా

రాజాపేట మండలం మొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు శ్రీకాంత్ వివరాలు చెప్పారు. కలెక్టర్ గా ఆర్. వైష్ణవి, డీఈఓ గా ఎం. పవన్ తేజ, ఎంఈఓ గా వి. అక్షిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎన్. నందిని ఉపాధ్యాయులుగా జి. హరీష్, బి . శ్రీచందన, జి. పావని లు చక్కగా వ్యవహరించినట్లు చెప్పారు. న్యాయ నిర్ణేతలుగా, కార్యక్రమ విజయవంతానికి పాఠశాల ఉపాధ్యాయులు చిక్క ఉదయ్ కుమార్ సహకరించినట్లు తెలిపారు. మల్ల గూడెం సర్పంచి జన్నపల్లి బాలరాజు రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రెడ్డి బోయిన పోచమ్మ రాజులు విద్యార్థులను అభినందించారు.

## మృతు ని కుటుంబానికి బియ్యం అందజేత

రాజాపేట ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన కోట బన్నీ ఇటీవల అకస్మాత్తుగా మరణించినందున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 4వ వార్డ్ మెంబర్ సొల్లేటి కవిత స్వామి 25కిల బియ్యం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు 7వ వార్డ్ మెంబర్ బడే.రాజు,మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, డీలర్ బడే. నర్సయ్య, బడే ఆంజనేయులు, లక్ష్మయ్య, బాలయ్య,మైసయ్య,మదారి, నాగరాజు, శివ గ్యార రాములు,రమేష్ ఎర్ర స్వామి,పరశురాములు, శ్రీకాంత్,కోట బాలనర్సయ్య, మహేందర్, మల్లేశం,వల్లూరి యాదగిరి, పల్లెపాటి ప్రవీణ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్ లో వైద్యం లభిస్తుందనే, నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుంది

.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:**

సమాజసేవలో ప్రతీఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. డాక్టర్స్ ఫర్ యు ఎన్జీవో సహకారంతో హెచ్సిఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్సిఎల్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పరికరాలు రోగి సంరక్షణ మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని బాగా పెంచుతాయని ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక వైద్య పరికరాలు సమకూర్చుకోవడం వలన పేదవారికి వైద్యభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడ ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా వైద్యం లభిస్తుందనే నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుందని తెలిపారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని. హెచ్సిఎల్ వారి ఆలోచన వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పట్ల నిబద్ధతను మరియు ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు దీలీని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు దీలీని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ బీదిలి ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సీమి సూరి,డాక్టర్ చేతన తీర్థహళ్ళి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అరుణ్‌కుమార్

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ)సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా చిప్పలపల్లి అరుణ్ కుమార్ 2026-2027 సంవత్సరానికి గాను ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బృందావన్ గ్రాండ్ హాల్‌లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడి తో పాటు కార్యదర్శిగా డి. జలేందరుడు, కోశాధికారిగా దొంతగాని శశాంక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐడిఎ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ రెడ్డి, డిసిఐ సభ్యుడు జి.విక్రమ్ రెడ్డిలు హాజరై ఎన్నికైన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి

**తిరుమలగిరి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తెలంగాణ యావత్ సమాజం తలదించుకునేలా నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన కుటుంబం దైవ దర్శనానికి వెళ్ళితే,టికెట్ లేదనే నెపంతో ఆ కుటుంబం పైన దాడి చేసి 2 నెలల పసి కందు మరణానికి కారణమైన అగ్రకుల దూరహంకురులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షి ంచాలని సీ.పీ.ఐ (ఎం ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు బుధవారం నాడు తిరుమలగిరి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబ యజమాని గణేష్ అతని బంధువులతో పాటు ఆడవాళ్లను కూడా విచక్షణ లేకుండా బూతులు తిట్టి గదిలో వేసి బంధించి అత్యంత పాషవికంగా దాడి చేసి,అనాగరిక చర్యలకు పాల్పడిన



దుండగులు 2 నెలల పాపను కాళ్లపై వేసిన కనికరించకుండా అత్యంత పాశ వికంగా కాళ్లతో తన్ని ఆ పసిపాప మరణానికి కారకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అగ్రకుల దృహంకారులను తక్షణమే అరెస్టు చేసి శిక్షి ంచాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు వేరుపుల లక్ష్మన్న, టి యు సి ఐ తుంగతుర్తి డివిజన్ ఉపాధ్యక్షులు మోరగుండ్ల జాను, అరుణోదయ నాయకులు ఈదుల యాదగిరి, నాయకులు ఈదుల రవి, ఈదుల అంజయ్య, బోల్ దాస్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

**.సూర్యాపేట, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)**



: ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం, ఉర్దూ పరీక్షలు బుధవారం జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 8,831 మంది విద్యార్థులకు,8,400 మంది విద్యార్థులు హాజరయ్యారు. జనరల్ విభాగంలో 7164 మంది విద్యార్థులకు గాను6,907 మంది హాజరు, వొకేషనల్ విభాగంలో1667 మంది విద్యార్థులను 1,493 మంది పరీక్ష రాశారు. మొత్తం 431 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.పరీక్ష సందర్భంగా ప్రశ్నాపత్రాల కొరత, ఓఎంఆర్ షీట్ల లోటు, ఆలస్య ప్రారంభం వంటి ఎలాంటి సమస్యలు తలెత్తలేదని స్పష్టం చేశారు. మాల్ప్రాక్టీస్ కేసులు ఏవీ నమోదుకాలేదని, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని వెల్లడించారు. పరీక్షల నిర్వహణ పూర్తిగా శాంతియుత వాతావరణంలో సాగిందని జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ వి. భాను నాయక్ పేర్కొన్నారు.తదుపరి రోజు పరీక్షల నిర్వహణకు

## పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలి

.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్.

**సూర్యాపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు.

## పరీక్షా కేంద్రాల వద్ద నీషేద ఆజ్ఞలు 144 సెక్షన్ అమలు

**సూర్యాపేట,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలో నారాయణ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కలశాల పరీక్షా కేంద్రాలను ఎస్పి నరసింహా పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, పరీక్షా సరళిని పరిశీలించి విధులు నిర్వహిస్తున్న ఎగ్జామినేషన్ సెంటర్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. పరీక్షా కేంద్రాల వద్ద నీషేద ఆజ్ఞలు 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతంగా పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. నిషేధ ఆజ్ఞలు ఉన్నందున పరీక్ష కేంద్ర పరిసరాల్లో లౌడ్ స్పీకర్లు, మైకులు, వాహన హరన్ లు ఉపయోగించరాదని కోరారు, జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురవకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఎస్పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ లు శివతేజ, మహెంద్రనాథ్, ఎగ్జామినేషన్ సిబ్బంది ఉన్నారు.

## కేశగాని బిక్షం కు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల నివాళులు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త):**



బొల్లంపల్లి గ్రామానికి చెందిన కేశగాని మహేశ్వర్ గౌడ్ తండ్రి బిక్షం అనారోగ్యంతో మృతిచెందడంతో, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మరియు మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ అంకిరెడ్డి వీరాంజనేయులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గోసుల విజయ్, వట్టే వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు, బిక్కినేటి సైదులు, తీగల సైదులు, బొడ్డు భయ్యన్న, చవ్వ యాదగిరి, కేలోతు రవీందర్, బింగి సాయి, దావుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన వాహనం" పథకంపై అవగాహన

### ట్రాక్టర్ యజమానులకు అధికారుల సూచనలు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలోని రైతు వేదికలో ఇసుక పన్ను పాలసీ కింద నమోదైన ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్లతో అధికారులు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "మన వాహనం" యాప్‌లో తాజా అప్‌డేట్‌లు, అమలు విధానం, రవాణాకు సంబంధించిన మార్పులు, భద్రతా చర్యలు వంటి అంశాలపై అధికారుల బృందం వివరమైన సూచనలు అందించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వేణు మాధవ్ రావు, డీఎస్పీ ప్రసన్న రాజు, ఎంవీఐ ఆదిత్య కుమార్, తహసీల్దార్ శ్రీకాంత్, జాజిరెడ్డిగూడెం ఎస్ఐ సైదులు, నాగారం డిప్యూటీ తహసీల్దార్ హుస్సేన్ బీ, మైనింగ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ట్రాక్టర్ రవాణా రిజిస్ట్రేషన్, యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాల్సిన వివరాలు, ప్రభుత్వం విధించిన కొత్త మార్గదర్శకాలను యజమానులు మరియు డ్రైవర్లకు స్పష్టంగా వివరించారు.అధికారులు మాట్లాడుతూ, "మన వాహనం" యాప్ ద్వారా ఇసుక రవాణా పారదర్శకంగా, నిబంధనలు ఉల్లంఘించకుండా సాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో యాప్‌లోని మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలించి, ట్రాక్టర్లను చట్టబద్ధంగా నడపాలని ట్రాక్టర్ యజమానులకు సూచించారు.



# మూడవ త్రైమాసికకు సంబంధించి డిసిసి బ్యాంకర్ల సమావేశం



**సూర్యాపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** 202526 ఆర్థిక సంవత్సర మూడవ త్రైమాసికకు సంబంధించి డిసిసి బ్యాంకర్ల సమావేశం ను బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చైర్మన్ గా, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్,కన్వీనర్,గానిర్వహించారు.మూడవ త్రైమాసికం సంబంధించి ఏప్రిల్, 2025 నుండి డిసెంబర్, 2025 వరకు రుణాలకు సంబంధించి వ్యవసాయ రుణాలలో వార్షిక బడ్జెట్ 3915.15 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే ఇందులో 9 నెలలు వ్యవధిలో 3568.08 కోట్లు వృద్ధి సాధించారని, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలో వార్షిక బడ్జెట్ 2999.48 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే ఇందులో 9 నెలల వ్యవధిలో 3075.68 కోట్లు వృద్ధి సాధించారని, ప్రాధాన్యత రంగాలలో వార్షిక బడ్జెట్ 9723.13 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే ఇందులో 9 నెలల వ్యవధిలో 7826.27 కోట్లు ప్రజలకు అందించి 80.49!! శాతం వృద్ధి సాధించారని మొత్తం వ్యవసాయ రుణాలు వార్షిక బడ్జెట్ 6914.63 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే ఇందులో 6643.76 కోట్లు ప్రజలకు అందించి 96.08 శాతం వృద్ధి సాధించారని వివరించారు.మొత్తం జిల్లా వార్షిక ప్రణాళికలో వార్షిక బడ్జెట్ 11919.74 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే ఈ బడ్జెట్ లో 10541.35 కోట్లు ప్రజలకు అందించి 88.44!! శాతం వృద్ధి సాధించారని వివరాలు తెలిపారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్బిఐ ఎల్డిఓ గోమతి, నాబార్డ్ జిల్లా మేనేజర్ రవీంద్ర నాయక్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సుధాకర్ రావు, ప్రసన్న కుమార్, శంకర్రావు జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, నరసింహ, నరసింహారావు జిల్లాలోని రీజినల్ బ్యాంకు మేనేజర్లు తదితరులు హాజరయ్యారు

## ఉద్యోగ పెన్షనర్ లకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అమలు చేయనున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం చేపట్టడం మరియు ఉద్యోగులకు కోటి బీమా సదుపాయం కల్పించడం లాంటి, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ ను మంజూరు చేయడం లాంటి ఉద్యోగ అనుకూల విధానాలను ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని సూర్యాపేట టీజీ జెఏసి నాయకులు టి ఎన్జీ వో ప్రధా కార్యదర్శి దున్న శ్యాం టిజీటి ప్రధానకార్యదర్శి భూపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఒక ప్రకటనలో తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.. ఉద్యోగ వర్గానికి ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చుల ను తొలగిస్తూ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా హర్షాతి రేఖలు వ్యక్తం చేస్తూనే, ఇంకా రాబోయే రోజుల్లో 51!! ఫిట్మెంట్ తో 1.7.2023 నుండి అమలు అయ్యేలా పిఆర్సి, పెండింగ్ డి ఏ ల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిలు జమ లాంటి సమస్యలను ప్రభుత్వం పరిస్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పి ఆర్ టి యు అధ్యక్షులు టీ జితేందర్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, పాండు నాయక్ చైర్మన్ లక్కపాక ప్రవీణ్ టిఎస్ సిపిఎస్ అధ్యక్షులు ఎన్ ఆకాశ వర్మ జేఏసీ కార్యదర్శి డాక్టర్ గోపి టిజివ రాష్ట్ర నాయకులు నందిపాటి రవి టీఎన్జీవో నాయకులు ఎం సైదులు టీజీవో నాయకులు నిమ్మల శ్రీనివాస్ టి పి టి యు ప్రెసిడెంట్ బి వెంకయ్య టిఐఎన్జీవో ప్రెసిడెంట్ పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు.

# ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండో లాంగ్వేజ్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా ఐదు సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్ బాలికల గురుకుల కళాశాల, టి ఎస్ మోడల్ కళాశాల, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల, ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా రెండు లాంగ్వేజ్ అయినా తెలుగు, హిందీ, సంస్కృతం పరీక్షలకు గాను 1159 మంది విద్యార్థులు ఉండగా, 1125 మంది హాజరైనట్లు కస్టడీయన్ అధికారులు తెలిపారు. 34 మంది పరీక్షలకు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో మొదటి రోజు పరీక్షలు ముగిసినట్లు వారు తెలిపారు. కాగా రెండు లాంగ్వేజి పరీక్షలను జిల్లా విద్యాశాఖ అధికారులు (డెక్) ప్రతినిధుల బృందం తనిఖీలు చేశారు.

# పుస్తకం మనిషిని మార్చే శక్తి కలిగిన ఆయుధం

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి**

**చౌడుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవా** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సంచార నవచేతన పుస్తక బస్సును బుధవారం సిపిఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం మనిషిని మార్చే శక్తి కలిగిన ఆయుధమని, జ్ఞానం పెరిగితేనే సమాజం ముందుకు వెళుతుందని ప్రతి గ్రామానికి పుస్తకాలు చేరాలని పేర్కొన్నారు. సాధారణ జ్ఞానం సాహిత్య గ్రంథాలను విస్తృతంగా చదవాలని సూచించారు. చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి సంచార గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.గ్రామాల్లోకి పుస్తకాలు తీసుకువచ్చే ప్రయత్నం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ వార్త



## మంత్రి కోమటిరెడ్డి కార్యాలయం కు వినతి పత్రం అందజేత



**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 25 (ప్రభాత వార్త):** జాజిరెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల రోడ్ల దుస్థితిని పరిష్కరించాలంటూ పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ నుండి తుంగగూడెం, జాజిరెడ్డిగూడెం–నల్లగుంట మీదుగా పర్సయపల్లి స్టేజి, జాజిరెడ్డిగూడెం నుండి కొత్తగూడెం, జనగాం హైవే నుండి వేల్పుచర్ల–తనంచర్ల, నకిరేకల్ హైవే నుండి బొల్లంపల్లి, అర్వపల్లి నుండి కాసర్లపహాడ్–కొమ్మాల, రామన్నగూడెం నుండి చాకలి గూడెం–కొత్తగూడెం వంటి మార్గాల్లో రోడ్ల నిర్మాణం లేక ప్రజలు భారీ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.గతంలో కొంత భాగంలో రోడ్లు నిర్మాణం చేసినప్పటికీ, ఇప్పుడు అవి పూర్తిగా దెబ్బతినిపోవడంతో గుంతలమయం అయ్యాయని తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్నవారు, గర్భిణీలు, పాఠశాల విద్యార్థులు, రైతులు, కూలీలు, ఇతర గ్రామాలకు ప్రయాణించే ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆర్ బి శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఈ రోడ్లను పునర్నిర్మాణం చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలంటూ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుండాలి

**ిసంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**




మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల లో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మెరిట్ రివిజన్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ ఏపిడి జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా పోటీ ప్రపంచంలో ముందుండాలని విద్యార్థి దశలో సరైన మార్గదర్శకత్వం ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. ముఖ్యంగా పరీక్షల ముందు పునఃశ్చరణకు ఇవి దోహదపడతాయని తెలిపారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగారావు మాట్లాడుతూ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన మెరిట్ రివిజన్ పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, డిఆర్డిఏ మండల సిసి విష్ణు, సీపీఐ మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ దుబ్బాక భాస్కర్, జర్నలిస్టులు కలకొండ సంజీవ, చిలివేరు సంజీవ, ఈద మల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మామ స్వామి ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బుధవారం వారి నివాసాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్మన్ పావని రమేష్ గౌడ్ దంపతులను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ నాయకులు ఉడత రామలింగం, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, రండి నరసింహ, రెహమాన్, దాసరి మనోహర్, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిల కించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.

చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 25:



గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ అమెర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని, గ్రామాభివృద్ధికి, కట్టుబడి ఉంటామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ సూరంశెట్టి ధనలక్ష్మి హనుమంతరావు, నాయకులు గ్రామ పెద్దలు కన్నా హనుమంతరావు, ప్రభాకర్ రెడ్డి, ఇన్నయ్య, రామకృష్ణ, నాగమణి, హరీష్ పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి

డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్



**గరిడేపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ ఆదేశించారు. మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డు లను, సిబ్బంది ఉపయోగించే రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ప్రధానంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయ్యే విధంగా చూడాలని కోరారు. ప్రధానంగా అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్ మందులను, ఇన్సులిన్లను బాధితులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య అధికారి వీ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, స్టాఫ్ నర్స్ యశోద, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా కలిసి పనిచేసి పట్టణాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దుదాం

మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :** ప్రజలు నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన నూతన మున్సిపల్ పాలకవర్గం అంతా సమిష్టిగా కలిసి పనిచేసే మున్సిపాలిటీని సర్వ సుందరంగా అభివృద్ధిలో మేటీ గా నిలుపు దామని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం నూతన మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పట్టణ అభివృద్ధి కోసం ప్రణాళికబద్ధంగా పని చేయాలని అధికారులను కోరారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి నిధులు తెచ్చి మున్సి పాలిటీలో ప్రత్యేక అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా వార్డులో వారీగా వివిధ సమస్యలపై చర్చ నిర్వ హించి, రాబోయే వేసవి కాలం లో నీటి ఎద్దడి లేకుండా చర్య లు తీసుకోవడంతో పాటు పారి శుద్ధం మెరుగుపరచాలని, లేఅవుట్ స్థలాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు సభ దృష్టి కి తీసుకురాగా



అభివృద్ధి ప్రణా ళికను సిద్ధం చేయాలని సంబం ధిత అధికారులను ఆయన కోర డం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, కమిషనర్ బి శ్రీనివాస్, కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి, తండు ప్రసాద్, నందిగామ శ్రీను అట్లూరి మంజుల, జక్కుల మల్లయ్య, సులువ నాగలక్ష్మి, మోదాల కామేశ్వరి, ఎరగాని సుష్మ, అమరబోయిన ఊహ పులిచింతల వెంకటరెడ్డి, దగ్గు బాటి కవిత, వల్లపు దాసు కృష్ణ, బెల్లంకొండ సంధ్య, బెల్లంకొండ లలిత, చిట్టిపోతుల భద్రమ్మ, దొంతిరెడ్డి పద్మ, ఉదయభాను, బొల్లెద్దు ధనమ్మ, చనగాని సైదు లు, కోడి జ్యోతి, విజయ లక్ష్మి, తదితర కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

హుజూర్ నగర్ రూరల్ ,ఫిబ్రవరి 25 ,ప్రభాతవార్త :



నీటిపారుదల పౌరసరఫరాల శాఖ ల మంత్రి నలమాద ఉత్తమ్ రెడ్డి సహకారంతో బూరుగడ్డ మాచారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ యరగాని రాధా నాగరాజు అన్నారు. బుధవారం బూరుగడ్డ గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులకు హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ముఖ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఎం ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులు సిసి రోడ్లకు 30 లక్షలు , డ్రైనేజీ పనులకు 10 లక్షలతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య యాదవ్ , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని బిక్షం , యరగాని గురవయ్య , మేకపోతుల వెంకయ్య, బత్తిని వీరబాబు , పెండెం మట్టపల్లి , బత్తిని వీరమ్మ సర్వయ్య , గూడెపు అండాలు ,శంభయ్య , యరగాని లక్ష్మీ సైదులు , వేముల గురువమ్మ, నాగరాజు ,సోమ గాని ఉపేంద్ర, నాగేశ్వరరావు , కాంపాటి వెంకటేష్ ,యరగాని మట్టపల్లి ,మండవ ఉపేందర్ ,రాగం నాగయ్య ,గడ్డం సత్యనారాయణ , చిమట సైదులు ,గూడెపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

చింతలపాలెం (ప్రభాతవార్త) ఫిబ్రవరి 25:

మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య శ్రీ అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు గ్రామ ప్రజలు భక్తులు బుధవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజారులు అర్చకులు శాస్రోక్తంగా, వేద మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రతిష్ట వేడుకలకు గ్రామంలోని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారి ప్రతిష్ట అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు సేకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తాసిల్దార్ సూరయ్య, ఎస్ఐ సందీప్ రెడ్డి లు, గ్రామ సర్పంచ్ కందుల రామకోటి రెడ్డితో కలిసి ప్రారంభించారు. అన్నదానం ఎంతో పుణ్యకార్యం అని పలువురు కొనియాడారు. మహిళలు, భక్తులు,



బంధువులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రతిష్ట వేడుకలను విజయవంతం చేశారు. దీనితో గ్రామంలో పండగ వాతావరణం సంతరించుకుంది. అన్నదాన కార్యక్రమంలో నాయకులు గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, పుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్, రామిరెడ్డి, పిచ్చిరెడ్డి, నరసింహారావు, కోటిరెడ్డి, ఇంద్రారెడ్డి, సీతారెడ్డి, హన్మిరెడ్డి పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బైక్ ఢీ కొని యువకుడు మృతి

చింతలపాలెం ప్రభాత వార్త ఫిబ్రవరి 25:



ట్రాక్టర్ బైకు ఢీకొని యువకుడు మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని దొండపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దొండపాడు గ్రామానికి చెందిన తిరుమల భాను సాయి, కిరణ్ అను ఇరువురు యువకులు ద్విచక్ర వాహనంపై గ్రామంలో సెంటర్ కు వెళ్తున్న క్రమంలో ఎదురుగా ట్రాక్టర్ వస్తూ మూల మలుపు తిరుగుతుండగా బైక్ ట్రక్కును ఢీ కొనడంతో ఆ ఇద్దరి యువకులు వెంటనే కింద పడిపోయారు. దీంతో యువకులకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలిస్తున్నటువంటి క్రమంలో సాయిబాను అనే యువకుడు మృతి చెందాడు. మరొకరు చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి డ్రైవర్ నా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 25** మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపులాయిపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణు గోపాలస్వామి దేవస్థానంలో రోహిణి నక్షత్రంను పురస్క రించుకొని గురువారం స్వామివారి మహా మండపంలో దివ్య సుదర్శన హోమాన్ని అర్చకుల వేద మంత్రోచ్చరణల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. ప్రతినెల రోహిణి నక్షత్రం రోజు సుదర్శన హోమం ని నిర్వహిస్తూ ఉంటారు, పౌర్ణమి రోజున స్వామి వారి మాస కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. హరిహరులు కొలువై ఉన్న ఈ క్షేత్రంలో ఆరుద్ర నక్షత్రం రోజున పరమేశ్వరుని కి ప్రత్యేక పూజలు,అభిషేకములు నిర్వహిస్తారు. సుదర్శన హోమంలో భక్తులు వేణు నాగమణి, చంద్రశేఖర్ సూర్య కళ,శ్రీమన్నారాయణ రమాదేవి,గుత్తా కృష్ణారెడ్డి అవనిజ,శ్రీనివాస్ శ్రీదేవి, దంపతులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారిని కొలుచుకున్నారు. సుదర్శన హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమంత వాహన సేవపై రామావతారంలో ఊరేగిన స్వామి వారు

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరుగు వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధ వారం స్వామి అమ్మవార్లను హనుమంత వాహన సేవపై రామావతారంలో లక్ష్మీ సమైతుడై నారసింహుడు తిరువీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శన మిచ్చాడు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను అందంగా శోభాయ మానంగా అలంకరించి భాజా భజంత్రీలు మధ్య,మంగళ వాయిద్యాల మధ్య, ఆలయ అర్చకులు,వేద పండితులు, రుత్వికులు,చదివే వేద మంత్రాల మధ్య స్వామి వారిని తిరుమాడ వీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ఉదయం ఆలయ అర్చకులు వేద పండితులు చదివే పంచ సూక్తాలు, పంచోప నిషత్తుల, మధ్య అభిషేకం గావించి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ధరింపజేసి వివిధ రకాల పుష్ప మాలికాలతో శోభయా మానంగా అలంకారం చేసి హనుమంత వాహనంపై స్వామి అమ్మవార్లను అధిష్టింపజేసి ఆలయ వీధులలో ఊరేగిం చారు. ఈ సందర్భంగా అలంకార సేవపై ఉన్న స్వామి అమ్మవార్ల సేవను దర్శించు కోవడానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు అధిక



సంఖ్యలో వచ్చి రామావతారంలో ఉన్నటువంటి స్వామిని వేనోళ్ల పొగుడుతూ జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు మధ్య స్వామి వారి సేవను ముందుకు నడిపారు. ఆలయం నుంచి బయలుదేరిన హనుమంత వాహన సేవకు ఆలయ అర్చకులు ముందుగా హారతినిచ్చి ఆలయ అర్చకులు,అధికారులు, రుత్వికులు,వేదపండితులు, ముందుకు నడవగా సేవను మంగళ వాయిద్యాల మధ్య భక్తులు చేసే జయ జయ ధ్వానాల మధ్య ఊరేగించారు. స్వామి అమ్మవార్ల సేవ ఆలయ తిరువీధులలో ఊరేగుతూ స్వామివారి అలంకార సేవను కళ్యాణ మండపంలో అదృష్టం చేశారు.స్వామివారికి ఎదురుగా పంచసూక్త పఠనం పంచోపని శక్తులు సమస్త వేద పారాయణాలను పఠనం చేశారు. అనంతరం తిరిగి స్వామి అలంకార సేవను ఆలయంలోనికి తీసుకొని వెళ్లి స్వామివారికి నిత్య పూజలు కైంకర్యాలను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి ఈవో భవాని శంకర్,ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు డిఇఒ దౌర్భాల భాస్కర శర్మ సురేంద్ర చార్యులు శ్రీధర్ ఆచార్యులు శ్రీనాథచార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు,ఆలయ అధికారులు నటరాజు, సీతారామచార్యులు నరేష్, వజ్జల తదితరులు పాల్గొన్నారు.

# టైపిస్ట్ కంప్యూటర్

## నిర్వాహకులకు వేతన శ్రేణి కల్పించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**



:రెవెన్యూశాఖలో కమిషనర్ కార్యాలయం, జిల్లా పరిపాలనాధికారి, మండల రాజస్వ అధికారి మరియు తహశీల్దార్ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకులను యథావిధిగా కొనసాగిస్తూ వారికి వేతన శ్రేణి కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకులు గజిటెడ్ అధికారుల సంఘం నాయకులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు , సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 632 మంది టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకుల సేవలను నిలిపివేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. వారిని యథావిధిగా విధుల్లో కొనసాగిస్తూ వేతన శ్రేణి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజావాణి సేవలు, రేషన్ కార్డుల జారీ, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాల అమలు, ఇతర ప్రభుత్వ సేవల నిర్వహణలో టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకుల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. వారి సేవలు లేకుండా రెవెన్యూశాఖలో పరిపాలన వ్యవస్థ సజావుగా సాగడం కష్టమని పేర్కొన్నారు.టైపిస్ట్ కంప్యూటర్ నిర్వాహకులు ఎక్కువగా నిరుపేద కుటుంబాలకు చెందినవారని, వారి సేవలు నిలిపివేస్తే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వారికి వేతన శ్రేణి కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సి. జగన్ మోహన్ ప్రసాద్, జిల్లా కోశాధికారి కంచనపల్లి శ్రీకాంత్, నాయకులు ఆర్. గణేశ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అండ్ అలైవ్ లో భాగంగా

## రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 25ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర డిజీపి ఆదేశాల



మేరకు, రాష్ట్రం లో రహదారి భద్రతను పెంపొందించుట లక్ష్యం తో, అరైవ్ అండ్ అలైవ్ పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి, ప్రజలకు, వాహన దారులకు,డ్రైవర్లకు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా, రోడ్డు ప్రమాదాల నిర్వహణకు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే, బుధవారం మండల కేంద్రం లో మాడుగులపల్లి పోలీసుల సహకారం తో,డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు ఏర్పాటు చేసి, చూపు సమస్యలు కలిగిన వారి ఉచితంగా కంటి అద్దాలను అందచేసి, ప్రమాదాల నివారనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్ పి



శరత్ చంద్ర పవార్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా,రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు, ముక్యంగా. వాహనాల వేగం కంటే భద్రతే ముఖ్యమని, సురక్షిత ప్రయాణానికి, సురక్షిత కంటి చూపు అవసరమని, అందుకే వాహన దారులకు, డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలను చేయిస్తున్నట్లు, మద్యం సేవించి వాహనాలను నడపరాదనీ, డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు దృష్టిని డ్రైవింగ్ పైనే కేంద్రికరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పక ధరించాలని ఇది మన అందరి బాధ్యతని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో మిర్యాలగూడ డిఎస్పి రాజ శేఖర్ రాజు, ఎస్ బి సీ ఐ రాము,మిర్యాలగూడ రూరల్ సీ ఐ పి ఎన్ డి ప్రసాద్,కంటి వైద్యులు,మాడుగులపల్లి ఎస్ ఐ క్రిష్ణయ్య, స్థానిక ఏమ్మార్వో సరోజ పావని, ఎంపిడిఓ వంశిదర్, ప్రజా ప్రతోనిధులు మాడుగులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్, ఆగామోత్కూర్ సర్పంచ్ అండెం రేణుక యాదయ్య, వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులు తదితరులున్నారు.

# ఫోర్టిఫైడ్ బియ్యంపై కలెక్టరేట్‌లో అవగాహన కార్యక్రమం

**మిల్లర్లు, అంగన్‌వాడీలు, రిటైలర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా ప్రజల్లో పోషకాహార లోపాలను నివారించేందుకు ఆహార పదార్థాల ఫోర్టిఫికేషన్‌పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో మిల్లర్ల సంఘ ప్రతినిధులు, అంగన్‌వాడీ సంఘాల నాయకులు, రిటైలర్ దుకాణదారులు, సంక్షేమ శాఖ , పౌర సరఫరాల శాఖల అధికారులు పాల్గొని ఫోర్టిఫికేషన్ అమలు, ప్రయోజనాలపై సమగ్ర అవగాహన పొందారు.పోషకాహార లోపాల నివారణకు ఫోర్టిఫికేషన్ సమర్థ మార్గంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి మనోహర్ మాట్లాడుతూ, ప్రజల్లో ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, గర్భిణీలలో కనిపిస్తున్న పోషకాహార లోపాలను తగ్గించడంలో ఫోర్టిఫైడ్ బియ్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ , విటమిన్ బి12 కలిగిన బియ్యం వినియోగం ద్వారా రక్తహీనత (అనీమియా) వంటి సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.ప్రభుత్వ పథకాల ద్వారా విస్తృత సరఫరాజిల్లా సివిల్ సప్లైస్ అధికారి రోజా మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్), సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, ఇతర సంక్షేమ సంస్థల ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి కీలక చజ్యిల్లా సంక్షేమ అధికారి నర్సింగ్ రావు మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలు మరియు సంక్షేమ వసతిగృహాల్లో ఫోర్టిఫైడ్ ఆహారం అందించడం వల్ల చిన్నారుల శారీరక , మానసిక అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. దీని ద్వారా భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు.నాణ్యత నియంత్రణపై ప్రత్యేక దృష్టిగెజిటెడ్ ఇన్‌స్పెక్టర్, డిజిగ్నేటెడ్ ఆఫీసర్ స్వాతి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇన్‌చార్జ్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ, ఫోర్టిఫికేషన్ అమలు ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు మరియు చట్టపరమైన మార్గదర్శకాలపై సమగ్ర వివరాలు అందించారు. ఫోర్టిఫైడ్ బియ్యం నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.మిల్లర్లకు సాంకేతిక మార్గదర్శకాలుఫోర్టిఫికేషన్ ట్రైనర్ డా. ఆంజనేయులు చాగంటి మాట్లాడుతూ, ఫోర్టిఫికేషన్ యొక్క శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించి, ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 తో ఫోర్టిఫైడ్ చేసిన బియ్యం వినియోగం ద్వారా పోషకాహార లోపాలను సమర్థంగా నివారించవచ్చని తెలిపారు. మిల్లర్లు ఫోర్టిఫికేషన్ ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

మద్దిరాల ఫిబ్రవరి25 ప్రభాతవార్త..



మండల పరిధిలోని చందుపట్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు తురక బిక్షం కుమారుడు గణేష్ రేణుకల వివాహ వేడుకకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాధరి కిషోర్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి చందుపట్ల సర్పంచ్ పాల్వాయి కరుణాకర్ అల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నా

## పాఠశాల విద్యార్థులకు దివిస్ కళ్ళజోళ్ళ పంపిణీ

చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త..



మండల వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం డివిస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. డివిస్ యాజమాన్యం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సి ఎస్ ఆర్ నిధుల నుంచి మంజూరు చేసిన కండ్ల అద్దాలను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఇటీవల నిర్వహించిన కంటి పరీక్షల్లో అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు 470 మంది విద్యార్థులకు కళ్ళద్దాలను అందజేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన డివిస్ యాజమాన్యం కు మండల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, భవాని, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు సురేందర్ రెడ్డి, దివిస్ సి ఎస్ ఆర్ ప్రతినిధులు బి.గోపి, జి.వెంకటేశ్వర్లు, జి. శివకృష్ణ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్మెట్ల పంపిణి

మాడుగులపల్లి,ఫిబ్రవరి 25ప్రభాతవార్త

రహదారి భద్రతను పెంపొందించుటలో భాగంగా, సురక్షి త



ప్రయాణానికి, రక్షణగా ద్విచక్ర వాహన దారులు,ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించాలని, అరైవ్, అలైవ్ కార్యక్రమం లో భాగంగా, బుధవారం స్థానిక పోలుసు, ప్రజా ప్రతినిధుల తో కలసి మండల పాత్రికేయ మిత్రులకు జిల్లా ఎస్ పి శరత్ పవార్ చేతుల మీదుగా ఉచిత హెల్మెట్ లను పంపిణి చేశారు.కార్యక్రమం లో మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూరల్ సీ ఐ పిఎన్డి ప్రసాద్, ఎస్ ఐ కృష్ణయ్య, పోలీసు సిబ్బంది, సర్పంచ్ లు ఆరూరి నరేష్, అండెం రేణుక యాదయ్య తదితరులున్నారు.

## నేటి బాల బాలికలు దేశ భవిష్యత్తులో భాగం కావాలి

నూతనకల్.. ఫిబ్రవరి 25 ప్రభాతవార్త..

మండల పరిధిలోని పెదనెమిల ప్రాదమిక పాఠశాలలోనీ విద్యార్థులకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఫోర్ టైమ్స్, రచయిత,విభిన్న పాత్రభినయ కళాకారులు,పర్యావరణవేత్త, సోషల్ వర్కర్ పెండెం కృష్ణ కుమార్ జాతీయ నాయకుల చిత్రపటాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక వెలికి తీయాలంటే స్వాతంత్ర సమరయోధుల గురించి,సైంటిస్ట్ ల గురించి విజ్ఞానం అవసరమనీ, అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో అవసరమని,నేటి బాలలే రేపటి పౌరులనీ, ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో విజ్ఞానాన్ని నేర్చుకోవాలనీ,దేశ భవిష్యత్తులో భాగస్వామ్యులై పెద్ద పదోన్నతులు పొంది ప్రజలకు సేవలు అందించే విధంగా ఉండాలని సూచించారు. పర్యావరణం కొరకు ప్లాస్టిక్ కవర్లను పక్కకు పెట్టి చేతి సంచులు వాడాలని,నీటిని పొదుపుగా వాడి భావితరాలకు అందించాలని,మొక్కలు నాటి సంరక్షి ంచాలని తెలియజేశారు. హెడ్మాస్టర్ నీరజ మాట్లాడుతూ నాలుగు సార్లు గిన్నిస్ రికార్డు సాధించిన డా.కృష్ణ కుమార్ మా స్కూలుకు రావడం మా విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహిస్తూ మా పాఠశాలకు ఉపయోగపడే సామాగ్రిని



అందించడం అభినందనీయమని, విద్యార్థులకు మంచి భవిష్యత్తు రావాలనే ఆలోచనతో తన స్వంత నిధులతో 33 సంవత్సరాల నుండి సేవ చేయడం చాలా సంతోషకరమని ,ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ 40 నిముషాలు ప్రత్యేక సమావేశం పొందినటువంటి వ్యక్తి మా పాఠశాలకు రావడంతో పాటు అవసరం అయ్యే సామాగ్రిని అందించడం చాలా ఆనంద దాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలో మృతిచెందిన ఘటనలో వ్యక్తి రిమాండ్.

సూర్యాపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

:ఇటుక బట్టీలో మృతిచెందిన ఘటనలో వ్యక్తి నీ రిమాండ్ చేస్తున్నట్లు రూరల్ సిఐ రాజశేఖర్ తెలిపారు. బుధవారం చివ్వేంల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ23.02.2026, తేదీన వల్లభాపురం గ్రామ శివారులో, లోగిలి హోటల్ సమీపంలో ఉన్న"శ్రీ శ్రీనివాస్ లైట్ వైట్ రెడ్ బ్రిక్స్" లో ఇటుక బట్టీలో మృతుడు పల్లపు రాజు ట్రాక్టర్ మట్టిని తొక్కుతుండగా కుండీ తొక్కిస్తుండగా అదుపుతప్పి పూర్తిగా ఓవర్ టర్న్ అయి ట్రాక్టర్ డ్రైవర్ పై పడడంతో, పల్లపు రాజు (40)అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిందే .ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసుల విచారణలో, ఇటుక బట్టీ యజమాని చల్లా నాగరాజు అట్టి ట్రాక్టర్ ని సరైన విదంగా నిర్వహించకుండా, అట్టి ట్రాక్టర్ కి రిజిస్ట్రేషన్ పీరియడ్ అయిపోయినప్పటికీ రెన్యువల్ చేయకుండా,ఇన్సూరెన్సు లేకుండా ట్రాక్టర్ యజమాని చల్లా నాగరాజు (43 )వల్లభాపురం గ్రామం, చివ్వేంల మండలం నిరక్ష ్యంగా వ్యవహరించినట్లు తెలిపారు.ట్రాక్టర్‌కు తరచూ రిపేర్లు వస్తున్నాయని చనిపోయిన డ్రైవరు తెలిసినప్పటికీ వాటిని




నిరక్ష ్యప్లరిచినట్లు విచారణలో తేలిందనీ ,ప్రమాదం జరిగిన రోజున కూడా ఎక్కువ ఆర్డర్ ఉందని డ్రైవర్‌ను పనికి పిలిపించి, ప్రమాదకర పరిస్థితుల్లో ట్రాక్టర్ వినియోగించడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందనీ తెలియజేశారు.నిందితుడి నుండి మొబైల్ ఫోన్‌ను మరియు ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి ట్రాక్టర్ ఏ పి 15 ఏ జి 45094 ను స్వాధీనం చేసుకొని. అతని ని రిమాండ్ కొరకు కోర్ట్ లో హాజరు పరచటం జరిగిందన్నారు. ఇట్టి విచారణ లో రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వేంల ఎస్ఐ మాహేశ్వర్ , ఎస్సై 2 కనక రత్నం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నా ప్రయాణం నాటక పోస్టర్ ఆవిష్కరించిన పాండురంగరావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో మార్చి 3న సాయంత్రం 6 గంటలకు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే బుద్ధునితో నా ప్రయాణం నాటకం ప్రదర్శనను పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో మట్టి మనిషి వేనెపల్లి పాండురంగారావు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికవేత్త డాక్టర్ రాజు, జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు ఆధ్వర్యంలో ఈ నాటకం ప్రదర్శించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని నాటకాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్, జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, సామాజిక కార్యకర్త ఉదయ, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

పెద్దవూర ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా తేల కంటి గూడెం ఉషా గార్డెన్స్ నందు పర్వేదుల వాస్తవ్యులు దండ అరుణ శ్రీనివాస్ రెడ్డి వారి ఆహ్వానం మేరకు కుమార్తె ప్రీతి రెడ్డి శివ శంకర్ రెడ్డి వివాహ మహోత్సవానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి రవీందర్ రెడ్డి, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గడ్డం సాగర్ రెడ్డి, ఇరుమాది పాపిరెడ్డి, దండ వీరారెడ్డి, దండ మధుకర్ రెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, కత్తి ముత్యాల రెడ్డి వల్లపు రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**తుర్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 విభాగము విద్యార్థులు క్యాంపులో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను కలిసి వరి ఇతర వంగడాల పంటల ఉత్పత్తి పెంపొందించే విధానాన్ని చేపట్టే చర్యలను వివరించారు .సేంద్రియ ఎరువుల వాడకం పంటల మార్పిడి వాణిజ్య పంటల నిర్వహణ వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, కోఆర్డినేటర్ కనక బాలరాజు ఎన్ఎస్ఎస్ వాలెంటైర్స్ శ్రీకాంత్ గణేష్, వంశీ విద్యార్థులు పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**తుర్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రశిక్ష అభియాన్ కార్యశాల నిర్వహించారు.పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడం ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యత అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల రమేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు చాంద్ పాషా, బొల్లు నరసింహ యాదవ్ ,మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి చిన్న చలమయ్యబినారం కనకయ్య, మేకల పాండుయాదవ్ ,గుండెబోయిన మల్లేశం, జహంగీర్ పాల్గొన్నారు

## గొల్ల కురుమల బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్ ఎత్తివేయాలి

**మర్రిగూడ /గట్టుప్పల్, ఫిబ్రవరి 25: ప్రభాతవార్త**

గత ప్రభుత్వ కాలంలో మునుగోడు ప్రాంతంలోని గొల్ల కురుమల కోసం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన నిధులను ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో వాకిటి శ్రీహరిను గొల్ల కురుమ సంఘం నాయకులు సాంబశివరావు (ఎమ్మెల్యే) ,నెల్లికంటి సత్యం (ఎమ్మెల్సీ) ఆధ్వర్యం లో కలిశారు. అకౌంట్లు ఫ్రీజ్ చేయడంతో తమ కనీస అవసరాల కోసం కూడా బ్యాంకు ఖాతాలను వినియోగించుకోలేకపోతున్నామని వాపోయారు. వెంటనే ఫ్రీజ్ ఎత్తివేసి, లబ్ధిదారులకు యథావిధిగా డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కలి ఐలయ్య యాదవ్, మంగ వెంకటేశ్, కుండె సత్తయ్య, సురేష్, బూడిద లింగయ్య యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, పంగ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## దేవుని హుండీ ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

**మర్రిగూడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మర్రిగూడలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ గర్భగుడిలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లిన ఘటన కలకలం రేపింది. బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు హుండీ కనిపించకపోవడంతో ఆలయ పూజారి ఎల్.వి. శర్మకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పూజారి ఎల్.వి. శర్మ, విజయ రామారావు, శ్రీ రామ్ గౌడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అన్న దానిపై కూడా పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. భక్తులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దేవాలయ భద్రతను కట్టుదిట్టం చేయాలని, నిందితులను త్వరితగతిన పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**ఆలేరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును ఆయన సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్యపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, తాగునీటి సదుపాయం, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ వెంకటమ్మ, పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణం పై వరణుడి ప్రతాపం



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 25 ప్రభాతవా**

మరికొద్ది గంటల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం జరుగుతుంది అనే క్షణంలో వరుణుడు అకాల వర్షరూపంలో తన ప్రతాపాన్ని చూపించాడు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరగనున్న స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అసలు జరిగే అవకాశం ఉందా లేదా అన్నట్టు అరగంట పాటు కురిసిన వర్షానికి కొండపైన కళ్యాణ మహోత్సవం కోసం ఏర్పాటుచేసిన కార్పెట్లు, టెంట్లు తడిసి ముద్దయ్యాయి. నేలపై పరిచిన కార్పొరేట్ అన్ని తడిసి ముద్దవడంతో భక్తులు చాలా ఇబ్బంది పడ్డారు. అలంకారంతో కూడిన స్వామి అమ్మవార్ల సేవ తిరువీదు లలో ఊరేగింపు ఉండక పోవచ్చు అనే సందేహాలు కొంతమంది ఆలయ అర్చకులు వ్యక్తం చేశారు.

## పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**తుర్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో బుధవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన తీన్మార్ మల్లన్న గ్రామ యువకులు కొత్తింటి సురేష్ ,పలుగుల శివకుమార్ బెజ్జనమైన నవీన్ గ్రామంలో పాఠశాల పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఒకే గదిలో నాలుగు నుండి ఐదు తరగతులు నిర్వహించడమే కాకుండా అదే ప్రాంగణంలో వంటగది ఇతర కార్యక్రమాలు జరుగుతున్నాయని చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఒక తరగతికి బోధించిన పాఠం మరో తరగతి విద్యార్థులకు అర్థం కావడం లేదని విద్యార్థులు తమ సమస్యను వివరించారు. సరైన వసతులు లేక చదువుకోలేక అంతరాయం కలుగుతుందని వాపోయారు. పాఠశాల పరిస్థితి నత్తనడకగా కొనసాగుతోందని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలు కూడా పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు అన్నారు.

## కిచెన్ షెడ్డు పనులు ప్రారంభించిన సర్పంచి

**రాజాపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవా**

రాజాపేట మండలం కుర్రారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం కిచెన్ షెడ్యూల్ నిర్మాణం పనులను సర్పంచి బొడ్డు భాస్కర్, ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి, వార్డు నెంబర్లు ఎండి యూసుఫ్, ఎర్రగుంట ప్రభాకర్, వడ్లూరి కవిత, నంద పాండు, మేడి స్వరూప, రాపాక మానస ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, నరసింహులు , గ్రామ సెక్రెటరీ ఉమేష్ , టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ , హౌసింగ్ ఏ ఈ వివేకానంద భూత్కూరి నరసింహారెడ్డి , కత్తుల అంజిరెడ్డి, పల్లపు వెంకట నరసయ్య, మేడి శ్రీనివాసులు,రొండ్ల స్వప్న, వల్లూరి దీవెన, జంగిటి మధులత, రేకులపల్లి అండాలు, రాగుల రాజు, వల్లూరి మమత తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**తుర్కపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి గుట్టపైన బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు .అనంతరం భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు అప్పల గోపాల శర్మ ,సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్, ఉప సర్పంచ్ బాల్నర్సయ్య, కమిటీ సభ్యులు పలుగుల లింగయ్య, తడక బాలరాజు తోడేటి జహంగీర్ ,పలుగుల నర్సింగరావు, పోగుల నర్సింలు, పలుగుల వెంకటేశ్వర్లు, మంగయ్య గారి వెంకటేష్, దుబ్బాక రవి, హరీష్ గౌడ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటాలు



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంతో పాటు, చిన్న లక్ష్మాపురం, బిలియా నాయక్ తండ ,బద్దూ తండ మల్కాపురం, వెంకటాపురం, వీరారెడ్డిపల్లి, తిరుమలపురం, వాసాలమర్రి, కొండాపురం ,గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో టిఆర్పి పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వివిధ గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం ,బీసీల సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ప్రజాపాలన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూదగాని హరిశంకర్ గౌడ్ ,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నరసయ్య గౌడ్ ,ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు ,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ నాయకులు పాంగల కిష్టయ్య, మోత్కుపల్లి రఘు, శ్రీనివాస్, తలారి రాజేష్ ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు